కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణుమాత్రమైన మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ;
ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా-1.

Regd No. M 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 48 సంచిక 40

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 10-5-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

దంతాలను శుభ్రపరచి
చిగుళ్లను బలపరచును...
బెంగాల్ కాలిఘాట్ పల్లుపొడి
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్,
మదరాస్-7.

విచారణలేకుండా 6 నెలలు పోంబే నిర్బంధం: శాసనం అమలు

కాంగో కేంద్రప్రభుత్వ నిర్ణయం: కటాంగా అధ్యక్షు విదేశమంత్రులపై దేశద్రోహ నేర విచారణ ఏర్పాటు

లియోపాల్డ్‌విల్లీ, మే 10: కటంగా అధ్యక్షుడు పోంబే దేశానికి ద్రోహంచేశాడనీ, కాంగో పౌరుల మరణానికి కారణమైన అంతర్యుద్ధాన్ని తెచ్చిపెట్టాడనీ లియోపాల్డ్‌విల్లీలోని కాంగో కేంద్రప్రభుత్వం ఆరోపించింది.

ఈ నేరాలు చేసినందుకు పోంబేను నిర్బంధంలో వుంచుతున్నట్లుకూడా ప్రభుత్వం ప్రకటించింది.

ఇందు నిమిత్తం ప్రభుత్వం 'నిర్బంధ శాసనాన్ని' ఒకదాన్ని నిన్న అమలు చేసింది. ఈ చట్టాన్ని అనుసరించి పోంబేను 6 నెలలపాటు విచారణ లేకుండా నిర్బంధంలో వుంచే అధికారం తనకు వున్నదని, ప్రకటించింది.

పోంబే కోకిలాట్‌విల్లీలో 18 రోజుల క్రిందటి కాంగో సైనికుల అధీనంలో వుంటున్న సంగతి తెలిసిందే.

ఆయనతోపాటు నిర్బంధంలోవున్న విదేశాంగమంత్రి ఎవరిస్టే కింబాపైకూడ ఈ నేరం ఆరోపించబడ్డాయి.

ఇప్పుడు అమలులో జరిగిన చట్టం ప్రకారం పోంబే భవిష్యత్తు న్యాయ సమీక్షా సంఘం సిఫార్సుపై ఆధారపడి వుంటుంది. ఆ సంఘం పోంబేపై ఆరోపణలకు సంబంధించిన సాక్ష్యాధారాలను పరిశీలించి లియోపాల్డ్‌విల్లీ ప్రధానికి తన అభిప్రాయాన్ని తెలియజేస్తుంది. ఆ నివేదిక అందిన 8 రోజులలోగా పోంబేను నిర్బంధంలోనే వుంచటమా, లేక విచారణకు నిలబెట్టటమా అన్నది ప్రధాని నిర్ణయిస్తారు. ఆ సంఘంలో ఎవరెవరు ఉండేదీ వెల్లడి కాలేదు.

ఆరోపణల వివరం

పోంబే మీద ఈ దిగువ ఆరోపణలు చేయబడ్డాయి! రాష్ట్రగవర్నరుకువుండే అధికారాలుమాత్రమే తనకు వుండగా, అతడు రాజ్యాధికారికి వుండేఅధికారాలను అక్రమంగా హస్తగతం చేసుకున్నాడు. కటంగాను స్వతంత్రరాజ్యంగా ప్రకటించి, కాంగో రిపబ్లిక్ ప్రధాన సంస్థలపై ధ్వజమెత్తాడు. కాంగో శాంతి భద్రతలకు తీవ్ర ప్రమాదాన్ని తెచ్చిపెట్టేవిధంగా తానూహించిన సర్వాధికారాన్ని దుర్వినియోగం చేశాడు. అంతేగాక, తాను అదేవిధంగా ప్రవర్తించదలిచినట్లు ప్రతికలు, రేడియో ద్వారా ప్రగల్భాలుకొట్టాడు. కేంద్రప్రభుత్వంనుంచి వేరుపాటును ధృవపర్చుకొంటూ కటాంగాకు వేరే ద్రవ్య వాణిజ్యములనుకూడా వేయించాడు. ఇటువంటి అధికారం రాజ్యాధికారికి మాత్రమే వుంది.

జాతీయసైన్యానికి వ్యతిరేకంగా వేరే సైన్యాన్ని ఏర్పాటుచేసి అంతర్యుద్ధాన్ని తెచ్చిపెట్టాడు. అందువల్ల కాంగో ప్రజలు చాలామంది మృత్యువాతబడవలసివచ్చింది. అంతేగాక జనసామాన్యం అందరిమేలుకై వినియోగించవలసిన డబ్బును ఇతర దేశాలనుంచి ఆయుధాలనూ, సైనికులనూ తెప్పించటానికి ఖర్చుపెట్టాడు.

ద్రోహంతో కూడిన ఈపనులన్నీ దేశభద్రతకు ప్రమాదాన్ని తెచ్చిపెట్టాయి. ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టడానికి రాజ్యాధిపతీ, ప్రభుత్వం నయమారాన చేసిన ప్రయత్నాలేమీ ఫలించలేదు' అని కూడా ప్రభుత్వం ప్రకటించింది.



మహనీయులకు జాతి జోహార్లు.

తూర్పు పాకిస్తాన్‌లో తుఫాను బీభత్సం

22 మంది మృతి: రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విపరీతనష్టం

ఢాకా, మే 10: గంటకు నూరుమైళ్ళ వేగంతో నిన్న తూర్పు పాకిస్తాన్‌పై ఎడాపెడా దెబ్బతీసిన పెనుతుఫాను ఫలితంగా 22 మంది నిహతులైనారు. అయిదుగురు గాయపడ్డారు. ఇంకో ఆరుగురు అయిపూ ఆనవాలు లేకుండా పోయారు. కనీ వినీ ఎరుగనంతటి ఉద్ధృతంగా వీచిన యీ గాలివాన తూర్పు పాకిస్తాన్‌లోని దాదాపు అన్నిజిల్లాలను నానా బీభత్సం చేసివేసింది.

నిన్న ఉదయం రాష్ట్రాన్ని యావత్తూ ఊపివేసిన యీ తుఫానుకు అనేకప్రాంతాల్లో యిళ్లూ వాకిళ్లూ, నేలమట్టమై పోయాయనీ, 80 దాకా పెద్ద పెద్ద పడవలు, ఆరు లాంచీలు, మూడు స్టీమర్లు మునిగిపోయాయనీ అర్ధరాత్రివరకు అందిన సమాచారాన్ని బట్టి తెలియవచ్చింది.

హోరుగాలి విజృంభణకు వైర్లు తపటపా తెగిపోవటంవల్ల ఢాకానగరంలో కొన్ని ప్రాంతాలు ఇంకా అంధకార బంధురంగానే ఉన్నాయి.

చిటగాంగ్, నాకాలీ జిల్లాలు ఢాకాతో ఏ విధమైన సంబంధం లేకుండా యింకా విడివడే ఉన్నాయి.

దాదాపు 16 అడుగుల ఎత్తున బ్రహ్మాండమైన సముద్రపుటలల ఒకటి ప్రచండంగా ఘర్షిల్లుతూ వచ్చి విరుచుకుపడటం మూలంగా రందతి, హాతియా, సోనేద్వీప దీవుల్లోని ప్రజలు లోతట్టుప్రాంతాలకు ఉరుకులు తీయవలసి వచ్చింది.

ఈ అలకాకిడికి యీ ద్వీపాల్లోని నీటిమట్టం 19 అడుగుల పెచిలుకువరకు లేచినందువల్ల గత అక్టోబరులో నాటి విధ్వంసకాండ పునరావృతం కాకుండ ప్రమాదం ఏర్పడ్డట్లు తాజా వార్తలను బట్టి తెలుస్తున్నది.

అయితే రాత్రి అధికారవర్గాలకు అందిన వార్తలబట్టి చూస్తే, యీ సముద్రపుటల తరువాత నిదానంగా తీసివట్లు కనిపిస్తున్నది. ఆస్తి, ప్రాణనష్టాలను గురించిన వివరాలేవీ యింతవరకు అందలేదు.

నెలుపలి జిల్లాలతో సంబంధాలు యింకా అల్లకల్లోలంగానే ఉన్నప్పటికీ, ఢాకానగరంలోను యింకా అనేక యితర ప్రాంతాల్లోను సాయంత్రానికల్లా వాతావరణం దాదాపు మామూలు స్థితికి వచ్చింది. ఆకాశంవైపు చూస్తే యీ భీభత్సంసంగతి అసలు తనకు ఏమీ తెలియనట్లే కనిపించింది.

బారిసాల్‌లో తెల్లవారుఝామున 2 గంటలకు ప్రారంభమైన గాలివాన నిన్న మధ్యాహ్నంవరకు తెరిపిలేకుండా ఎడాపెడా కొడుతూనేఉంది. దీని తీవ్రతకు అనేకయిళ్లు ధ్వంసమైనాయి.

ఇదిలాఉండగా తూర్పు పాకిస్తాన్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ ఆజామ్ ఖాన్ అధికారుల అవసర సమాచారాన్ని ఏర్పాటుచేసి తక్షణ సహాయచర్యలకు గు 7 లక్షలు మంజూరుచేయాలని నిర్ణయించారు.

వరకట్నంకోరినా, ఇచ్చినా, పుచ్చుకున్నా శిక్ష: బిల్లుకు పార్లమెంటు ఉభయసభల ఆమోదం

'కట్నం' నిర్వచనంనుంచి మినహాయింపు

న్యూఢిల్లీ, మే 9: వరకట్నాల నిషేధచట్టాన్ని భారత పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశం నేడు ఆమోదించింది. ఈ చట్టం వరకట్నాలను నిషేధించటమేకాక ప్రత్యక్షంగాకానీ, పరోక్షంగాకానీ కట్నాలు అడిగిన రినీ. పుచ్చుకున్నవారినీ, ఇచ్చినవారినీ కూడ శిక్షార్హులను చేస్తుంది.

అయితే వివాహపు బేరంగా కాక వివాహ సందర్భంలో ఇచ్చే బహుమతులు కట్నాలుగా పరిగణింపబడవని ఉభయసభల సంయుక్త సమావేశం నిర్వచించింది.

వరకట్న నిషేధచట్టంలోని కొన్ని నిబంధనల విషయంలో పార్లమెంటు ఉభయ సభలకూ మధ్య ఉన్న కొన్ని అభిప్రాయభేదాలు ఈ విధంగా సంయుక్త సమావేశంతో సమసిపోయాయి.

108 వ సూత్రం ప్రకారం ఈ సవరితమైన చట్టాన్ని ఉభయ శాసనసభలు విడివిడిగా ఆమోదించినట్లు భావించబడుతుంది. ఈ చట్టం ఇక రాష్ట్రపతి ఆమోదానికి వెళ్తుంది.

వరకట్న నిషేధచట్టాన్ని పార్లమెంటు సంయుక్త సమావేశం రెండురోజులు చర్చించిన పిదప 'కట్నం' అనే పదానికి ఇచ్చిన నిర్వచనానికి 'ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కానీ' అనే పదాలు చేర్చాలన్న సవరణను ఆమోదించింది.

వరకట్నాన్ని నిర్వచించే క్లాజుకుగల వివరణను తొలగించాలనే సవరణను సభ్యులు 192-230 ఓట్ల తేడాతో నిరాకరించారు. ఈ వివరణ వివాహ సమయాలలో ఇచ్చిన బహుమతులు వివాహపు బేరానికి సంబంధించినవై తేతప్ప కట్నాలలో చేరవని స్పష్టీకరిస్తున్నది. ఈ వివరణ ఉండాలని లోకసభ పట్టుపట్టింది.

న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్ ప్రసంగిస్తూ ఈ వివరణను ఉంచినా తొలగించినా కట్నానికి గల నిర్వచనం అంతగా మారబోయేది లేదనీ, వివరణ నిర్వచనంలో అంతర్లీనమై ఉండటమే అందుకు కారణమనీ అన్నారు. సహజ వాత్సల్యంతో ప్రేమతో వివాహ సమయాన వధూవరుల కిచ్చే కానుకలను కట్నాలుగా పరిగణించటానికి వీలుపడదని శ్రీ సేన్ అన్నారు.

ఈ వివరణపై స్వేచ్ఛగా ఓట్లు చేసే హక్కును కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ తన సభ్యులకు ఇచ్చింది.

కట్నం కోరిన వారిని శిక్షించే సందర్భంగా ప్రాసిక్యూట్ చేయటానికి ముందు రాష్ట్రప్రభుత్వపు, లేక రాష్ట్రప్రభుత్వం అందుకు గాను నియమించిన ప్రతినిధుల అనుమతి పొందాలనిన్యాయశాఖ ఉపమంత్రి ప్రతిపాదించిన సవరణను సంయుక్త సమావేశం ఆమోదించింది.

ప్రాసిక్యూట్ చేయటానికి ముందు అనుమతి పొందాలి అనే ఈ సవరణలోని నిబంధనను తొలగించాలి అనే సవరణపై ఓటింగు తీసుకోగా 50 మంది మాత్రమే ఓటు చెసినందున రెండవ సవరణ నిరాకరింపబడింది.

కట్నాలు కోరటాన్ని శిక్షార్హం చేయాలని లోకసభ పట్టుబట్టగా రాజ్యసభ అందుకు వ్యతిరేకించింది. అలా శిక్షించటం హింసించటమే అని రాజ్యసభ అభిప్రాయపడింది. పొంతనలేని ఈ రెండు అభిప్రాయాలూ అధికార సవరణ సామరస్యం ఒనగూరుస్తున్నది అని శ్రీ ఎ. కె. సేన్ అన్నారు. ఈ సవరణ తెప్పు ఫిర్యాదులకు ప్రతిగా పనిచేయగలదని ఆయన అన్నారు.

నేటి చర్చలలో శ్రీ జైపాల్ సింగ్ (ఝార్ఖండ్) బిల్లును పూర్తిగా వ్యతిరేకించారు. తాము అన్నివిధాలైన నిషేధాలకు వ్యతిరేకులమని అన్నారు.

ఆచార్య కృపలానీ బిల్లును వ్యతిరేకిస్తూ కోడలు చట్టం పరిష్కరించజాలదనీ నిర్మూలించజాలదనీ అన్నారు. ఈ చట్టాన్ని అమలుపరచటం సాధ్యం కాదనీ, ఈచట్టం పనికిరాని వ్రాతలైపడిఉంటుందనీ ఆయన అన్నారు. అంతేకాక ఈచట్టం కొంగుగు ప్రోత్సాహించినవలవారికి వివాహానికి సంబంధించిన ఉభయపక్షాలనూ ఇక్కట్లపాలు చేసే అవకాశం కల్పించవచ్చు అని ఆయన అన్నారు. ఫిర్యాదీకి అనుకూలంగా పెళ్ళికుమారుడుగానీ పెళ్ళికుమార్తెగానీ కట్నం అడిగినట్లుకానీ పుచ్చుకున్నట్లుగానీ ఇచ్చినట్లుగానీ సాక్ష్యమివ్వనందున ఈచట్టం అమలు జరుగదనీ శ్రీ కృపలానీఅన్నారు. ఈసందర్భంలో కోర్టువారిచర్య వివాహ వినాశంలోనే ప్రతిఫలించగలదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈవిషయాలు కోర్టులవరకూ వెళ్ళితే ఆత్మహత్య కేసులు అత్యధికం కాగలవని శ్రీ కృపలానీ హెచ్చరించారు.

శ్రీ కృపలానీ ఇంకా ఇలాఅన్నారు. "నేను చట్టాన్ని వ్యతిరేకిస్తున్నందున కట్నాల నిషేధాన్ని వ్యతిరేకిస్తున్నానని అనుకోవద్దు. దేశంలో వివిధ సాంఘిక ఆచారాలతో కూడుకున్న విభిన్నకులాలు తెగలు అనేకంవున్నాయి. కాని ఈ బిల్లు అత్యల్పసంఖ్యాకులైన విద్యావంతుల తిరిగతిని, అంగులోనూ ముఖ్యముగా ముగ్ధతిరగతివారిలో అతిసామాన్యులపై దృష్టినిలిపింది."

వరకట్నాలకు వ్యతిరేకంగా స్త్రీలు సంఘటితంగా సత్యాగ్రహాన్ని ప్రారంభించాలని ఆచార్య కృపలానీ సలహా

(5 వపేజీ చూడుడు)

సరిహద్దువివాదంపై ఢిల్లీకి చేరిన చైనా నివేదిక ప్రతి

వైదేశికశాఖ నిపుణులచే పరిశీలన

న్యూఢిల్లీ, మే 10: భారత చైనా సరిహద్దు చర్చలను గురించిన సమష్టి నివేదిక తాలూకు చైనా నివేదిక ప్రతి ఇప్పుడు అందినదనీ, విదేశాంగ వ్యవహారాలశాఖ నిపుణులు దానిని పరిశీలిస్తున్నారనీ తెలుస్తున్నది.

ఈ వివాదంలో భారత చైనాలు, తమ తమ వాదానికి బలంగా సమర్పించిన వివిధ చారిత్రక పత్రాలు, దేశపటాలు, తదితర ఆధారాలను పరిశీలించేనిమిత్తం యీ చర్చలు జరిగి ఉన్నాయి.

ఉభయ ప్రతినిధి వర్గాలవారు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు, ప్రధాని శ్రీ చౌఎన్‌లైకి కొద్ది మాసాలక్రితం తమ నివేదికలను సమర్పించి ఉన్నారు. ఈ నివేదిక లందటంతోనే భారతదేశంలో దానిని ప్రకటించారు.

చైనీయుల నివేదిక ప్రతి యిప్పుడే అందింది. ఉభయపక్షాల వాదాలకు సంబంధించిన ఒడంబడిక పాఠాలకు, దీనికి వ్యత్యాసం ఏదైనా ఉన్నదేమోననే ఉద్దేశ్యంతో నిపుణులు దీనిని పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

కాంగోలో సమితి ప్రత్యేక ప్రతినిధి

దయాళ్ స్థానే నరసింహన్?

ఐక్యరాజ్యసమితి, మే 9: కాంగోలో సమితి ప్రధాన కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధిగా వుంటున్న శ్రీ రాజేశ్వర దయాళ్‌ను నెమ్మదిగా ఆ పదవినుంచి తప్పించివేస్తారని సమితి వర్గాలవారు జాగరూకతతో చేస్తున్న వ్యాఖ్యలను బట్టి పరిశీలకులకు అనిపిస్తోంది.

శ్రీ దయాళ్ కాంగోనుంచి ఇక్కడికి వచ్చిన కొత్తలో, ఆయన ఇక్కడ ఒకటి రెండు వారాలపాటు వుండి తిరిగి వెడతారని అనుకున్నారు. దరిమిలాను, అప్పుడు జరుగుతూవున్న సర్వప్రతినిధి సభా సమావేశం పూర్తి అయేదాకా ఆయన ఇక్కడ వుంటారని చెప్పబడింది. అటుతర్వాత మళ్ళీ ఆయన, సలహా సంఘ సమావేశాలు ఒకటి రెండు రోజులకు కిందటే హాజరు అయేందుకు వుంటున్నారని చెప్పారు.

సమితి సమాచారాలను రోజూ పత్రికలవారికి తెలిపే శ్రీ జార్జి ఇవాన్ స్మిత్‌ను కలుసుకొన్నప్పుడల్లా విలేఖరులు శ్రీ దయాళ్ కాంగో ఎప్పుడు వెడుతున్నారని అడగటం పరిపాటి అయింది.

శ్రీ దయాళ్ కొద్ది రోజులలో కాంగో వెడతారనీ, అయితే అక్కడ ఆశ్చర్యకాలం వుండకపోవచ్చుననీ విశ్వసనీయ వర్గాలద్వారా నేడు తెలిసింది.

ఇది ఇట్లా వుండగా, సమితి సహాయ కార్యదర్శి శ్రీ సి. వి. నరసింహన్ పేరొకటి కాంగోలో సమితి కార్యకలాపాలసందర్భంలో ఇప్పుడు తరచు వినవస్తోంది. ఒక ప్రత్యేకపు పనిమీద శ్రీ నరసింహన్ కాంగోవెళ్లి, ఇప్పుడు అక్కడే వున్నారు.

లుముంబా హత్య దర్యాప్తు

సమితి న్యాయమూర్తులచే గురువారం ప్రారంభం

ఐక్యరాజ్యసమితి, మే 10: కాంగో ప్రథమ ప్రధాని పాట్రిస్ లుముంబా హత్య గురించి సమితి తరఫున ముగ్గురు న్యాయమూర్తులు గురువారం నాడు ఇక్కడ దర్యాప్తు ప్రారంభించనున్నారు.

బర్మా, టోగో, ఎథియోపియాలకు చెందిన ఈ న్యాయమూర్తులు రహస్యంగా సమావేశమవుతారు.

పర్షియా పార్లమెంటు రద్దు: షా ఉత్తర్వు

టెహరాన్, మే 10: ఇరాన్ పాలకుడు షా, పార్లమెంటు ఉభయ సభలను నిన్న రాత్రి రద్దు చేశారు.

ప్రధానమంత్రి జఫార్ షెరిఫ్ అమానీ ప్రభుత్వ పతనాన్ని పురస్కరించుకొని షా యీ చర్య తీసుకున్నారు. జీతాలు నిరాకరిస్తూ ఉపాధ్యాయులు చేసిన సమ్మె విషయంలో ప్రభుత్వ విధానంపై నిశిత విమర్శ చెలరేగినమీదట శ్రీ అమానీ ప్రధానమంత్రి పదవికి మే 6 న రాజీనామా చేశారు.

డా. అలీ అమానీ అనే ఒక ధనవంతుడైన పెద్ద భూస్వామి, నూతన మంత్రివర్గం ఒకదానిని ఏర్పాటుచేసి షా ఆమోదాన్ని అర్థించారు.

తన నియామకం జరిగిన పిమ్మట కొత్త ప్రధాని రేడియోలో ప్రసంగిస్తూ, దేశం ఆర్థిక దారిద్ర్యాన్ని ఎదుర్కొంటున్నదని హెచ్చరించారు.

ఇరాన్ జాతీయ సంపద చాలా భాగం దుబారా అయిపోయిందనీ ఆర్థిక శాసనాలను త్రోసిపుచ్చటం జరిగిందనీ, ఆర్థిక, ద్రవ్య విధానాలు కొనఊపిరితో నిలిచి ఉన్నాయనీ ఆయన తెలియజేశారు.

తిమను ముంచివేయనున్న యీ భయంకరమైన ఆర్థిక సుడిగుండంనుంచి తప్పించుకోవాలంటే దేశీయులు నడుములు బిగించి స్వంతి ఖర్చు మామూలు ఖర్చులు తగ్గించుకోవలసి ఉంటుందన్నారు.

పార్లమెంటు రద్దు ఉత్తర్వును షా, ఒక ప్రత్యేక డిక్రీ ద్వారా అమలు పరిచారు.

ప్రజల కోర్కెలు, ప్రజాభిప్రాయాలదృష్ట్యా, జాతి హక్కులను, శ్రేయస్సును కాపాడటానికి రాజ్యాంగ రక్షణకు పార్లమెంటు ఉభయ సభలను రద్దు చేసినట్లు యీ ఉత్తర్వులో ఉంది.

ఇప్పుడు అమల్లోఉన్న ఎన్నికల శాసనాలను సవరించినమీదట కొత్త ఎన్నికలు జరపటానికి ఏర్పాటు జరిపించవలసినదిగా యీ ఉత్తర్వు ప్రభుత్వాన్ని కోరుతున్నది.

సమ్మె చేస్తున్న ఉపాధ్యాయులు తిరిగి పనిలో చేరవలసినదిగా కొత్త ప్రధాని డా. అమానీ విజ్ఞప్తి చేశారు.

పోలీస్ మేజర్ అరెస్టు

గత మంగళవారంనాడు నినాదాలు చేస్తూ ప్రదర్శనలు జరుపుతున్న ఒక ఉపాధ్యాయునిపై కాల్పులు జరిపిన నేరానికి ఒక పోలీస్ మేజర్ అరెస్టయినట్లు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

నేడే చూడండి!
ప్రసాద్ ఆర్టుపిక్చర్సు వారి
భార్యాభర్తలు
నిర్మాత: ఎ.వి.సుబ్బారావు · దర్శకత్వం: కె.ప్రత్యగాత్మ
సమయుగ
S.E.RAO
K.V.K.R.



ఆంధ్రప్రదేశ్ యొక్క గుంటూరు, కృష్ణా, తూర్పు, మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో అధునిక పద్ధతులతో పొగాకు పండించేయుచున్నది. ఏగరెట్టుకు తయారుచేసే విమిత్రం పద్ధతియే పొగాకు పేరిమూలంగా పండుచేయు బదే కర్మాగారములు వేలాంది ఈ జిల్లాలు యందంతలా వున్నట్లు గుర్తించదలియున్నది. గుంటూరు, ముఖ్య విక్రయ స్థానం. ఇప్పుడే పద్ధతియే విగరెట్ పొగాకు ఎగుమతి విమిత్రం, యునైటెడ్ కింగ్‌డమ్ రష్యా మరియు ఇతర దేశములకు పొందుచున్నది.
పొగాకు గాధ...5
Panama
20
CIGARETTES
GTC
కొండాయి-57
భారత దేశమందు ఇట్టి నరిత్రమల్లో గొప్ప జాతీయ పంట
పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

తెనాలి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ది 25-5-61 వ తేదీ సాయంత్రము 5గం॥ 4-30ల వరకు తెనాలి మునిసిపల్ కమీషనరుగారిచే యీ క్రింద సూచింపబడిన పనులకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. టెండరులు కాంట్రాక్టు ఆఫీసు పనిచేయు వేళలందు మునిసిపల్ యింజనీరుగారిచే పొందవచ్చును. పెండరు ఫారములు ప్రతి ఒక్కొక్క పనికు రు. 2/-లు చొ॥ మునిసిపల్ ప్రధానాఫీసులో ది 23-5-61 గం॥ 4-30 ల లోపల చెల్లించి పొందవలెను.

పనుల వివరములు	యం. యస్. యు పథకాలు యిందులో ఎస్టిమేట్లు మొత్తం
1. వార్డు నెం. 13, 14, 17, 19 లలో 16 సందులకు సీమెంటు రోడ్డు వేయుట	రు. 29,657-00
2. తాళ్లరోడ్డు వేయుట	రు. 4246-00
3. మట్టిరోడ్డు వేయుట	రు. 1225-00
4. యితర పనులు	రు. 746-00
మొత్తం	రు. 35,873-00

(సం) కె. యల్. శాంబారావు, బి.ఇ.
కమీషనరు.
మునిసిపల్ ఆఫీసు, తెనాలి 5-5-61.

మైసూరు మాన్యుయల్

మంజూరు భాగము రు. 6, ఎలక్ట్రికల్ భాగము రు. 6, స్ట్రక్చరల్ డ్రైయింగు రు. 5, పబ్లిక్ హెల్త్ రు. 5, మెకానికల్ డ్రైయింగు రు. 5, మొదలగు వుత్తకములు, [illegible] ఎం.కె. వెంకటగుంటపాలెం, [illegible] (కృష్ణాజిల్లా.)

నోటీసు

చిత్తూరు జిల్లా, తిరుపతి, మదనపల్లి మరియు పెంటు ఆస్పత్రులలో 1-6-61 తేదీ నుండి ప్రారంభించబడు మంత్రసాని శిక్షణకుగాను యీ క్రింద పేర్కొన్న అర్హతలు గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. విద్య: కనీసము 6 వ తరగతి ఉత్తీర్ణత మరియు వ్రాయవలెను.
2. వయస్సు: 18 సంవత్సరములకు పైగా గల సంవత్సరములకు లోబడి వుండవలెను.

చిత్తూరు నివాసులపరనూ, బయటవారులకు, అనివాసులకు, ఎక్కువ విద్యార్హతలు గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

దరఖాస్తులు యీ క్రింద కనుబరచిన నమూనాలలో జిల్లా వైద్యాధికారికి 20-5-61 వ తేదీలోగా చేరునట్లు పంపవలెను. ఏ ఖాస్తులు చేరినట్లు గృహపరచుకోక పంపిన వారు వారి చిరునామా ప్రాంతపు కొండదరఖాస్తుతోపాటు పంపవలయును. దరఖాస్తుతో పాటు వారి విద్యార్హత, వయస్సు, కులము, నివాస స్థలము, బుజువు చేయు పత్రముల యొక్క నకళ్లు పంపవలయును.

20 మంది అభ్యర్థులు మాత్రమే తీసికొనబడుదురు.

జిల్లా, వైద్యాధికారి,
చిత్తూరు.

తెలుగులో "సి" నమూనా

మంత్రిసాని శిక్షణ కోర్సు నిమిత్తము ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రవేశము పొందుటకుగాను యీ క్రింద పేర్కొన్న అర్హతలు గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. విద్య: కనీసము 6 వ తరగతి ఉత్తీర్ణత మరియు వ్రాయవలెను.
2. వయస్సు: 18 సంవత్సరములకు పైగా గల సంవత్సరములకు లోబడి వుండవలెను.

ఎస్.టి., ఎస్.సి. మరియు ఇతర వెనుకబడిన కులాల వారికి వయస్సు సడలింపు కలదు.

దరఖాస్తులు యీ క్రింద కనుబరచిన నమూనాలో జిల్లా వైద్యాధికారికి 20-5-61 వ తేదీలోగా చేరునట్లు పంపవలెను. ఏ ఖాస్తులు చేరినట్లు గృహపరచుకోక పంపిన వారు వారి చిరునామా ప్రాంతపు కొండదరఖాస్తుతోపాటు పంపవలయును. దరఖాస్తుతో పాటు వారి విద్యార్హత, వయస్సు, కులము, నివాస స్థలము, బుజువు చేయు పత్రముల యొక్క నకళ్లు పంపవలయును.

20 మంది అభ్యర్థులు మాత్రమే తీసికొనబడుదురు.

జిల్లా, వైద్యాధికారి,
చిత్తూరు.

తెలుగులో "సి" నమూనా

మంత్రిసాని శిక్షణ కోర్సు నిమిత్తము ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రవేశము పొందుటకుగాను యీ క్రింద పేర్కొన్న అర్హతలు గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. విద్య: కనీసము 6 వ తరగతి ఉత్తీర్ణత మరియు వ్రాయవలెను.
2. వయస్సు: 18 సంవత్సరములకు పైగా గల సంవత్సరములకు లోబడి వుండవలెను.

చిత్తూరు నివాసులపరనూ, బయటవారులకు, అనివాసులకు, ఎక్కువ విద్యార్హతలు గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

దరఖాస్తులు యీ క్రింద కనుబరచిన నమూనాలో జిల్లా వైద్యాధికారికి 20-5-61 వ తేదీలోగా చేరునట్లు పంపవలెను. ఏ ఖాస్తులు చేరినట్లు గృహపరచుకోక పంపిన వారు వారి చిరునామా ప్రాంతపు కొండదరఖాస్తుతోపాటు పంపవలయును. దరఖాస్తుతో పాటు వారి విద్యార్హత, వయస్సు, కులము, నివాస స్థలము, బుజువు చేయు పత్రముల యొక్క నకళ్లు పంపవలయును.

20 మంది అభ్యర్థులు మాత్రమే తీసికొనబడుదురు.

జిల్లా, వైద్యాధికారి,
చిత్తూరు.

టెండరు నోటీసు

1371 ఫసలీలో అనగా 1-7-61 నుండలు 30-6-62 వరకు ఒక సంవత్సరమునకు తిరుమల తిరుపతి దేవస్థానమునకు సంబంధించిన దేవస్థానములకు కొబ్బరి టీసు ఇతర సంస్థలు వీటికు కావలసిన యీ క్రింద వివరించిన వస్తువులు వగైరాలు సప్లైచేయుటకు కంట్రాక్టు చేయగోరుచారు 15-5-61 సాయంత్రం 4 గంటలలోగా తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి ఆఫీసులో సీలువేసిన టెండర్లు చేరునట్లు పంపుకోవలయును. ఈ టెండర్లను ఆ రోజున సాయంకాలం 4-15 గంటలకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారివల్లగానీ, వారివల్ల అధికారముపొందిన యే యితర అధికారులవల్లగాని తెరవబడును. ఆ సమయములో టెండరుదార్లుగూడా హాజరు వుండవచ్చును.

తిరుమలలోను, తిరుపతిలోను గొల్లలయందున్న పశువులు-ఏనుగులు-గుఱ్ఱములు వీట్లకు కావలసిన పేండ అనగా (1) ఎండు పరికసువు (2) పచ్చికసువు (3) జొన్న చొప్ప (4) రాగిచొప్ప (5) తుంగ, జంబు (6) మళ్లీ, రాగి ఆకు దినుసులు (7) అవిశాకు వగైరా వస్తువులు సప్లైచేయుటకున్ను, దేవస్థానములకున్ను దేవస్థానములకు సంబంధించిన ఇతర సంస్థలకున్ను కావలసిన కూరగాయలు, బీమపాకులు, దూసలు అనే మట్టి పంటపాత్రలు వగైరాలు సప్లైచేయుటకున్ను, ఉత్సవములలో కావలసిన మత్తాబులు, చిరాపలు వగైరా బాణములు (Fire works) సప్లైచేయుటకున్ను, వాషింగ్ బస్ లైట్లు, సర్చ్ లైట్లు, యిళాయిలు కట్టుటకు హాయుటకున్ను కావలసిన మజూరును సప్లైచేయుటకున్ను, దేవస్థానము కొరకు వగైరా సంస్థలకు కావలసిన లేడి లేని మంచి ఎండు చింతబొగ్గులు సప్లై చేయుటకున్ను"—

టెండరు కండిషనులు, ఫారములు ఇతర వివరములు తెలుసుకొనగోరువారు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి ఆఫీసులో ఆఫీసు పనిచేయు కాలములో విచారించి తెలుసుకొనవచ్చును.

(సం) సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. 8-5-61.

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

టెండరు నోటీసు

1371 ఫసలీలో అనగా 1-7-61 నుండలు 30-6-62 వరకు ఒక సంవత్సరమునకు తిరుమల తిరుపతి దేవస్థానమునకు సంబంధించిన దేవస్థానములకు కొబ్బరి టీసు ఇతర సంస్థలు వీటికు కావలసిన యీ క్రింద వివరించిన వస్తువులు వగైరాలు సప్లైచేయుటకు కంట్రాక్టు చేయగోరుచారు 15-5-61 సాయంత్రం 4 గంటలలోగా తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి ఆఫీసులో సీలువేసిన టెండర్లు చేరునట్లు పంపుకోవలయును. ఈ టెండర్లను ఆ రోజున సాయంకాలం 4-15 గంటలకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారివల్లగానీ, వారివల్ల అధికారముపొందిన యే యితర అధికారులవల్లగాని తెరవబడును. ఆ సమయములో టెండరుదార్లుగూడా హాజరు వుండవచ్చును.

తిరుమలలోను, తిరుపతిలోను గొల్లలయందున్న పశువులు-ఏనుగులు-గుఱ్ఱములు వీట్లకు కావలసిన పేండ అనగా (1) ఎండు పరికసువు (2) పచ్చికసువు (3) జొన్న చొప్ప (4) రాగిచొప్ప (5) తుంగ, జంబు (6) మళ్లీ, రాగి ఆకు దినుసులు (7) అవిశాకు వగైరా వస్తువులు సప్లైచేయుటకున్ను, దేవస్థానములకున్ను, దేవస్థానములకు సంబంధించిన ఇతర సంస్థలకున్ను కావలసిన కూరగాయలు, బీమపాకులు, దూసలు అనే మట్టి పంటపాత్రలు వగైరాలు సప్లైచేయుటకున్ను, ఉత్సవములలో కావలసిన మత్తాబులు, చిరాపలు వగైరా బాణములు (Fire works) సప్లైచేయుటకున్ను, వాషింగ్ బస్ లైట్లు, సర్చ్ లైట్లు, యిళాయిలు కట్టుటకు హాయుటకున్ను కావలసిన మజూరును సప్లైచేయుటకున్ను, దేవస్థానము కొరకు వగైరా సంస్థలకు కావలసిన లేడి లేని మంచి ఎండు చింతబొగ్గులు సప్లై చేయుటకున్ను"—

టెండరు కండిషనులు, ఫారములు ఇతర వివరములు తెలుసుకొనగోరువారు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి ఆఫీసులో ఆఫీసు పనిచేయు కాలములో విచారించి తెలుసుకొనవచ్చును.

(సం) సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. 8-5-61.

రైల్వే సర్వీస్ కమిషన్, చెన్నపురి

ఎంప్లాయిమెంటు నోటీసు

నెం. 4/61/522

వివరణ

కెండవ పే కమిషనువారి సిఫారసుల మేరకు, అసిస్టెంటు స్టేషన్ & జనరల్ సర్వీస్ (కాటగిరీస్ 1 & II) వారికి తాత్కాలికంగా రు 260-15-440-20-500 నుండి రు 335-20-475-25-575--ఇబి-25-650 లకు వర్తింపబడినది. ఈ కెండు కాటగిరీలకు దరఖాస్తులను అందుకొనుటకు ఆఖరు తేదీ 29—5—61 వరకు పొడిగింపబడినది.

పబ్లిక్ వైద్యశాఖ ప్రిపరేటరీ-ప్రొఫెషనల్ కోర్సులకు ప్రవేశాలు 1961-62

తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో పబ్లిక్ వైద్యశాఖ ప్రిపరేటరీ-ప్రొఫెషనల్ కోర్సులలో ప్రవేశించడానికి ఆంధ్ర ప్రాంతానికి కెండన అభ్యర్థులనుండి నిర్ణీత ఫారాలలో దరఖాస్తులు ప్రిన్సిపాల్, ఆంధ్ర పబ్లిక్ వైద్యకళాశాల, తిరుపతి, చిత్తూరుజిల్లాకు 14-6-61వ తేదీ సా॥ 5 గంటలలోగా అందేట్టు కోరబడుతున్నాయి.

ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారాలు పై కళాశాల కార్యాలయంనుండి 0-75 నయా పైసలు మనీఆర్డరుద్వారా గాని లేక స్వయంగా వెళ్లించిగాని పొందవచ్చు. పాస్టులు, హాస్టల్ అర్థర్లు, సాంపులు ఆమోదించబడవు. మునిఆర్డరు కూపనులో "ప్రి-ప్రొఫెషనల్ కోర్సుకు దరఖాస్తు" అని వివరంగా వ్రాయటం అవసరం.

ప్రీ-యూనివర్సిటీ కోర్సులో గ్రూపులో 50 శాతం అంతకు ఎక్కువ మార్కులువచ్చిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు పెట్టుకోవటం మంచిది. ఇవి పెడ్యూల్డు కులాలు, తెగల అభ్యర్థులకు మార్కుల పరిమితి అంటూ ఉండదు. ఎన్నికైన అభ్యర్థులు కళాశాలకు అనుబంధించబడివున్న ఎన్.సి.సి. రైఫిల్స్ యూనిట్‌లో చేరవలసి ఉంటుంది.

దరఖాస్తులు పంపేకవర్ పై "1961-62 విద్యా సంవత్సరానికి పబ్లిక్ వైద్యశాస్త్రం ప్రీ-ప్రొఫెషనల్ కోర్సుకు దరఖాస్తు" అని వ్రాసి పంపాలి.

పి. ఎం. ఎన్. నాయుడు,
డైరెక్టర్.

సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరేటు మద్రాసు

సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టర్ ఆఫీసు నెం. 15, హాకింగ్ టన్ రోడ్, షెట్‌పట్, మద్రాసు—31 యందు 1961 మే నెల 18 వ తేదీ మ॥ 2 గంటలకు బహిరంగ వేలములో 7 ఫ్లాట్ లేడ్లు జపానీస్ కర్యూరు, ఎస్ బటనులు, లవంగములు, ధాన్యాల సంచులు, కంకుపువ్వు, విక్రయింపబడును. వేలము పరులు, నిబంధనలు మరియు విక్రయము చేసేసామగ్రి పూర్తి రిజిస్టర్ కావలసినవారు పైఆఫీసులోని సూపరింటెండెంటు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, ఎక్సైజ్ ప్రివెంటివ్, వారినుండి పొందవచ్చును.

DA—457(5)/61.

భారత ప్రభుత్వము: ఆహారము మరియు వ్యవసాయపు శాఖ

నెం: 2(3)/61 Contr—C.

సెంట్రల్ స్టోరేజి డిపో, విశాఖపట్నంవద్ద ఆహారధాన్యములు, పిండి, పంచదార, యెఱుపులు, మరియు యితర సరకులకు రవాణాకంట్రాక్టర్లను నియమించుటకు ఇండియా ట్రెసిడెంటు తరఫున సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ కంట్రాక్టు 4-6-61 తేదీనుండిగాని అటుపైన నిర్ణయింపబడే తేదీనుండిగాని రెండు యేండ్ల కాలము అమలులో యుండవలెను. టెండర్లు రీజనల్ డైరెక్టర్ (పుడ్) దక్షిణప్రాంతం, మంగళవలాస్, 20, లజ్ అవిన్యూ, మైలాపూరు, మద్రాసు—4 వారికి 19—5—61 తేదిన సా॥ 4 గంటలలోగా నిర్ణయించిన ఫారంలో పంపవలెను. సదరు ఫారములు కావలసినవారు సెట్టు 1 కి రు 15/= వంతున రొఖముగా (తపాలాస్టాంపు తిరుగరాదు) చెల్లించి పై ఆఫీసునుండి పొందవచ్చును. ఈ ఫారములు యితరులకు మార్చకూడదు. ఇందుకుపొందిన రశీదును టెండరుఫారమునకు జతచర్చి పంపవలెను. లేకున్న టెండర్లు అంగీకరింపబడవు. DA-540(3)/61.

టెండరు నోటీసు

యీ క్రింద వివరించిన పనులను సప్లయిచేయుటకు సీలు వేసిన టెండర్లు తే 16-6-61దీ సాయంత్రము 4 గం॥ వరకు కోరబడుచున్నవి.

డైరెక్టర్ ఆఫ్ యానిమల్ హస్బెండ్రీ, కిరతాబాద్ హైదరాబాద్ ఆఫీసునుండి టెండరు ఫారములకు దరఖాస్తుద్వారా పొందవచ్చును. టెండర్లు దాఖలు చేసికొనుటకు ఆఖరు తేదీ 16-6-61 సాయంత్రము 4 గంటలు సదరు దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ యానిమల్ హస్బెండ్రీ డిపార్టుమెంటు ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్ వారికి పంపుతూ కవరుపైన టెండర్లు అని వ్రాసి పంపవలెను.

పనుల వివరములు: మధ్రాజాతి గేదెలు (బర్రెలు) సుమారు 200.

డైరెక్టర్ ఆఫ్ యానిమల్ హస్బెండ్రీ
హైదరాబాద్.

క్రీడలు

డేవిస్ కప్:

భారతకు మండల ఛాంపియన్ షిప్

ఫైనల్లో 4-1 మ్యాచీలలో జపాన్‌పై గెలుపు: ఇషిగురోపై అబ్‌తార్ ఆలీ విజయం

న్యూఢిల్లీ, మే 8: టెన్నిస్ నిపుణులు అనుకున్నట్లే, డేవిస్‌కప్ తూర్పుమండల ఫైనల్లో భారతదేశం 4—1 మ్యాచీలతో నేడు విజయం సాధించింది.

నేడు జరిగిన తొలి సింగిల్స్ మ్యాచిలో జాతీయ ఛాంపియన్ రామనాథన్ కృష్ణన్, జపాన్ ప్రముఖ ఆటగాడైన అట్సు షీమియాగీని 6-4; 6-1; 6-4 సెట్లతో ఓడించి 3-1 ఆధిక్యాన్ని సంపాదించారు.

ముఖర్జీ స్టాడియంలో ఆడిన రిజర్వు ఆటగాడు అబ్‌తార్ ఆలీ, ఆఖరు సింగిల్స్ మ్యాచిలో, ఇషిగురో (జపాన్)ను 4-6; 6-4; 6-0; 2-6; 6-4 సెట్లతో ఓడించి తన రాకను సార్థకం చేసుకున్నారు.

ఆదివారంనాడు పడ్డ వర్షపు జల్లులకు మిటమిటలాడిన మే నాటి వాతావరణం స్వల్పంగా చల్లబడ్డప్పటికీ ఎండయింకా తీవ్రంగానే ఉంది. అయినా నేటి ఆటను చూడటానికి చాలామంది జనం వచ్చారు.

డేవిస్‌కప్ అంతర మండల ఫైనల్లో భారతదేశం యిస్తాను అమెరికన్ మండల విజేతలతో ఆడుతుంది.

యూరోపియన్ మండల పోటీలు: ఫిన్లండ్ ఆధిక్యం

ఇస్తాంబుల్, మే 7: డేవిస్‌కప్ యూరోపియన్ మండల పోటీలలో ఫిన్లండ్ టర్కీపై 3-0 ఆధిక్యం సంపాదించింది.

బ్రిస్బెల్స్‌లో బెల్జియం పోలాండ్ (3-2), కైరోలో ఇటలీ, అరబ్ రిపబ్లిక్‌ను (5-0) బుఖారెస్ట్‌లో దక్షిణాఫ్రికా రుమేనియాను (4-1), స్పెయిన్, యుగోస్లావియాను, పిడించాయి.

డెన్మార్క్ హంగరీలు సమ ఉజ్జీలైనాయి.

టోక్యోలో ఒలింపిక్ క్రీడలు

1964 లో అక్టోబరులో

టోక్యో, మే 8: టోక్యోలో జరుగనున్న ఒలింపిక్ క్రీడలను 1964 అక్టోబరులో జరిపాలని ఆర్గనైజింగ్ కమిటీ నిశ్చయంగా నిర్ణయించింది. ఈ క్రీడలను జూన్‌లో జరపాలని మొదట్లో నిర్ణయించి ఉన్నారు.

జాతీయ క్రీడాకేంద్రం

డా॥ శ్రీ మూలీ చే ప్రారంభోత్సవం

పూటీయాలు, మే 8: కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో రు 75 లక్షల ఖర్చుతో నిర్మించబడిన జాతీయ క్రీడాకేంద్రానికి యూనియన్ విద్యామంత్రి డా. కె. యల్. శ్రీ మూలీ నిన్న లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు.

ఆసియా-అంతటిలోను ప్రప్రథమంగా ఏర్పాటైన యీ కేంద్రం ఆటమార్పులో హాకీ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం పని ప్రారంభించింది.

ఈ సందర్భంలో డా. శ్రీ మూలీ మాట్లాడుతూ, దేశంలో క్రీడల ప్రమాణాన్ని అభివృద్ధిపరచటానికి మనము కొనసాగిస్తున్న కృషిలో యీ కేంద్రం కొత్తపుట్టమని పేర్కొన్నారు.

జాతీయ క్రీడాకేంద్రం గవర్నర్ల మండలి అధ్యక్షుడైనట్టి రాజకుమారి అమృతకౌర్ త్వరలో స్వీకరిస్తారని తెలియవచ్చింది.

కరీంనగర్ జిల్లా సమ్మేళనంలో శ్రీ నరసింహం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 8: ప్రభుత్వ కార్యదర్శి, అదనపు డెవలప్‌మెంటు కమిషనర్ అయిన శ్రీ సి. నరసింహం అధ్యక్షతన కరీంనగర్ జిల్లా సమ్మేళనం స్థానిక బహుళార్థక పాఠశాలలో ఏప్రిల్ 29, 30 తేదీలలో జరిగింది.

ప్రజాస్వామిక వికేంద్రీకరణ వల్ల కలిగే లాభాలను డిప్యూటీ డెవలప్‌మెంటు కమిషనర్ శ్రీ హమీద్ అలీ ఖాన్ అధ్యక్షతన క్రింద మొదటిరోజు జరిగిన సమ్మేళనంలో చర్చించారు.

శ్రీ నరసింహం మాట్లాడుతూ ప్రజాస్వామిక వికేంద్రీకరణ ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతమైందన్నారు. పథకాలు అమలుపరచడంలో కొన్నిలోపాలుండవచ్చు కాని, పంచాయితీ రాజ్యం క్రింద దేశం అభివృద్ధి చెందడానికి అదేమీ ఆడ్డురాదని తెలిపారు. మన ఆర్థికపరిస్థితి ప్రజావసరాలకనుగుణంగా లేదని, మనదేశపు ఆర్థికస్థాయిని పెంపుచేయడానికి సహకారం, శక్తి దల, పర్యటించి పనిచేయడం మొదలయినవి చాలా అవసరమని శ్రీ నరసింహం విజ్ఞప్తిచేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను శ్రీ నరసింహం తిలకించారు.

త్యాగరాజ ఉత్సవం

నాగస్వరంపై కృతుల ఆలాపన: నెహ్రూ ఆసక్తి

న్యూఢిల్లీ, మే 4: విశ్రాంతిగా కర్నాటక సంగీతాన్ని నాదస్వరంపై విశేషంగా ప్రసిద్ధిబడసినధరతి నాట్యాన్ని చూచేందుకూ త్యాగరాజ ఉత్సవం ప్రధాని శ్రీ నెహ్రూకు నేడు సదవకాశాన్ని కల్పించింది.

జాతీయ సాంస్కృతిక సంస్థ ఏర్పాటుచేసిన త్యాగరాజోత్సవానికి ప్రధాని శ్రీ నెహ్రూ గౌరవఅతిథిగా హాజరయ్యారు. ఉత్సవకార్యక్రమాన్ని సారం ఉపన్యసించేందుకు బదులుగా (నిరాకరించి), నాదస్వరంపై ప్రసిద్ధములయిన త్యాగరాజకృతులను వింటూనూ, భరతనాట్యంలో నాటిప్రాముఖ్యతను గమనిస్తూను ప్రధాని నెహ్రూ ఒక గంటసేపు విశ్రాంతిగా కూర్చున్నారు.

విజ్ఞానభవన్‌లో త్యాగరాజు చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి ప్రధాని త్యాగరాజబుషికి జోహారు అర్పించారు. నాదస్వరం వాయించిన శ్రీ కాళైకురిచి అరుణాచలంకు, భరతనాట్యం ప్రదర్శించిన కుమారి కలై ఆరికికి పండితులను ప్రధాని శ్రీ నెహ్రూ బహుమానించారు.

శ్రీ నెహ్రూ వెళ్ళిపోయిన తర్వాత పనులు, గృహనిర్మాణ, సరఫరాశాఖల మంత్రి శ్రీ జెవాడ గోపాలరెడ్డి, దేశీయాంగవ్యవహారాల సహాయమంత్రి శ్రీ బి. ఎన్. జాకార్ త్యాగరాజు గొప్పదనాన్ని ప్రశంసిస్తూ మాటాడారు. త్యాగరాజుకు తమ శ్రద్ధాంజలినర్పిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ సందేశాన్ని పంపారు.

శరావతి ప్రాజెక్టు ద్వితీయదశ నిర్మాణం

215 లక్షల డాలర్ల ఋణం మంజూరు

వాషింగ్టన్, మే 8: దక్షిణభారత దేశంలోని శరావతీలోయ జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు ద్వితీయదశ నిర్మాణానికి సహాయంగా 215 లక్షల డాలర్ల ఋణం ఇవ్వడానికి ఆమోదించినట్లు అభివృద్ధి ఋణ సహాయనిధి నేడు ప్రకటించింది. ప్రథమదశ ప్రస్తుతం నిర్మాణంలో వున్నది.

ఈ నిధి గత జూన్‌లో 840 మిలియన్ డాలర్లు ప్రథమదశ నిర్మాణానికిగాను ఋణం మంజూరు చేసింది ఈ రెండవ ఋణంతో అమెరికాలోకావలసిన వస్తుసామగ్రి కొనుక్కొని, సంస్థల సహాయం స్వీకరించాలని మరరు వున్నది.

మైసూరు రాష్ట్రంలో వున్న ఈ ప్రాజెక్టు రెండవదశ నిర్మాణానికి మొత్తం రూ 27.4 కోట్లు విలువగల రెండు ఋణాలు ఇవ్వడానికి అమెరికా ఆమోదం తెలిపినట్లు భారత దేశంలో అమెరికా రాయబారి శ్రీ జాన్ కెనత్ గాల్‌బ్రెయిత్ నేడు ప్రకటించారు.

అమర్చిన కిలోవాట్‌కు కాగల ఖర్చు దృష్ట్యా యీ ప్రపంచంలోని జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలోకల్లా బాగా కలిసి వచ్చే వాటిల్లో ఇది ఒకటి. ఇప్పుడు మంజూరయిన డాంట్లో రు 10.2 కోట్లు అమెరికా అభివృద్ధి ఋణ నిధినుంచి విదేశీద్రవ్యం కొరకు లభిస్తున్నది.

ఈ ప్రాజెక్టు క్రింద ద్వితీయదశలో 445 వేల కి. వా. అదనపు విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది.

మరో 7 విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి భారత దేశంలో అమెరికా సహాయం చేసుకుని వున్నది. శరావతి ద్వితీయదశలో పవర్ హౌస్ విస్తరణ, డాం ఎత్తు 188 అడుగులకు పెంచడం జరుగుతాయి.

భారత భూభాగంపై పాకిస్తానీయుల అతిక్రమణ

పశ్చిమబెంగాల్ నివేదిక కోసం నిరీక్షణ

న్యూఢిల్లీ, మే 8: ఏప్రిల్ 11 న పాకిస్తాన్ పోలీసులు, సర్వేయర్లు, మరికొంతమంది భారతభూభాగంపై చేసిన అతిక్రమణనుగూర్చి సమగ్రమైన నివేదిక పంపించవలసిందిగా భారత ప్రభుత్వము పశ్చిమబెంగాల్ ప్రభుత్వమువారిని కోరి వున్నారు.

నివేదిక అందిన తరువాత ఏమి చర్య తీసుకొనవలసిందీ నిర్ణయిస్తామని నేడు లోక్‌సభలో శ్రీ మల్లోత్రా ప్రశ్నకు సమాధానము ఇస్తూ విదేశ వ్యవహారాల పార్లమెంటు కార్యదర్శి శ్రీ జె. యన్. హజారికా వెల్లడించారు.

ఉత్తర అటాంటిక్ విదేశ మంత్రుల సభ

బడుగు దేశాలకు ఆర్థిక సహాయంపై చర్చలు

అస్లో, మే 8: ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల విదేశాంగ మంత్రులు మూడు రోజుల సమావేశం నేడిచ్చట ప్రారంభమైనప్పుడు నాట్యో విదేశాంగ మంత్రులకు స్వాగతం చెబుతూ అట్లాంటిక్ ఒడంబడిక రాజ్యాలకు వెలుపల రాజకీయ, సాంఘిక, మానవ విధ్వంసము నేది "ఈరోజుల్లో మనను ఎదుర్కొంటున్న మహత్తర సవాలు" అని చెప్పాడు. పెక్కు కొత్త జాతులు స్వాతంత్ర్యాన్ని పొందడం, పేదరికం మానవుడికి అర్థంకలిగిన ప్రపంచం మొత్తంమీద సాగుతున్న తిరుగుబాట్లకు నాట్యో ప్రజలు హర్షామోదాలు తెలుపుతున్నారన్నారు.

ఈ సమావేశం జరుగుతున్న నాట్యో పార్లమెంటు భవనానికి కొన్ని వందల గజాలదూరంలో "యాటం బాంబును నిషేధించాలి" అని కోరుతున్న ప్రదర్శకులు తమ నినాదాలు వ్రాసివున్న అట్టలు మోస్తూ ప్రశాంతంగా నిలబడారు.

అట్లాంటిక్ ఒడంబడిక రాజ్యాల్లో బడుగుగా వున్న దేశాలకు ఆర్థిక సహాయం సమస్య అనేది ఈ సమావేశంలో తర్వాతి యాజెండాగా వుంది. రక్షణ ఏర్పాట్లపై ఈ సమావేశంలో చర్చలు జరగకపోవచ్చు అని భావిస్తున్నారు.

పాకిస్తాన్ రాజ్యాంగం

ఉపహారగానం కూడదని అయూబ్ ప్రకటన

రావల్పిండి, మే 8: పాకిస్తాన్ భవిష్యత్ రాజ్యాంగము గూర్చి వివాదముగాని, ఉపన్యాసముగాని చేయవలదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు తమ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ అయూబ్ ఖాన్ అధ్యక్షుని భవనములో న్యాయమూర్తి మహబూబ్‌ఖాన్ సమర్పించిన రాజ్యాంగ నివేదికను స్వీకరించారు. ఈ స్వీకరణోత్సవము మంత్రులు, రాజ్యాంగ రచనా మండలి కార్యదర్శి సమక్షములో జరిగింది.

భవిష్యత్ అంతమున అధ్యక్షుని కోరికపై అందరు కలిసి దేశ ఐక్యమత్యము కోసము, ప్రజల సౌభాగ్యము కోసము ప్రార్థనలు చేశారు.

రాజ్యాంగము ముసాయిదా తయారు అయ్యేలోగా ప్రాథమిక సూత్రాలను నిర్ణయించి వెల్లడిస్తామని శ్రీ అయూబ్ ఖాన్ తెలియజేశారు.

భవిష్యత్ రాజ్యాంగము ఎల్లా వుండాలో ఈ నివేదిక సూచికగా వుందని ఈ నివేదికలో దేశచరిత్రలో చరిత్రాత్మకమైన ఘట్టము ప్రారంభిస్తుందని ఆయన అన్నారు.

"మనము చరిత్రను సృష్టించ దలిస్తే సృష్టిస్తాం-మనమంతా విజ్ఞతతో, స్థైర్యంగా, ప్రాంతీయాభిమానములకు అతీతముగా వ్యవహరించవలసి వుంటుందని" మంత్రివర్గ సహచరులను అధ్యక్షుడు శ్రీ అయూబ్ హెచ్చరించారు.

ఉప సంఘం వారి పరిశీలన పూర్తి అయ్యే వరకు నివేదికను బెల్లడించరాదని కుంటున్నారు.

సింహళ తమిళ సమస్య: ప్రధాన మంత్రి హామీ

మద్రాసు, మే 8: సింహళములో జరుగుతున్న సంఘటనలు గూర్చి భారత ప్రభుత్వమువారు నిర్లక్ష్యముగా లేరని మామూలు రాయబార వర్గాల ద్వారా చేయదగినదంతా చేస్తున్నట్లు ప్రధాన మంత్రి తమకు హామీ ఇచ్చివున్నారని తమిళ జాతీయ పక్షము నాయకుడు శ్రీ ఇ. వి. కె. సంపత్తు నిన్న సాయంత్రం ఒక బహిరంగ సభలో చెప్పాగు. సింహళములో పరిస్థితి ఇంకా హీనమైతే భారత ప్రభుత్వము కల్పించుకొని అవసరమైన చర్య తీసుకుంటుందని హామీ ఇచ్చినట్లు గూడా శ్రీ సంపత్ తెలియజేశారు.

కవితా

[తెలుగులో -వార్తలు ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
అంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, మే 11:

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8.15 హిం. వా. 8-30 సంగీత పరిచయ కార్యక్రమం,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 స్త్రీ సంసార్, 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే) 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ. వా. 2-20 బి వలె,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వా. 6-15 మరాటీ శ్రోతలకు, 7-15 కలమ్-యి-జబాన్సే, 7-30 నేనుమాత్రం చేయలేనా? 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8-40 విరామ సంగీతం, 8-45 జి. ఎమ్: ఖాన్: సారంగి, 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం, 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30

"భారత కమ్యూనిస్టుల వైఖరి దేశానికి ప్రమాదకరం"

ప్రజలు జాగరూకులై మెలగాలని సంజీవ రెడ్డి విజ్ఞప్తి

బెంగుళూరు, మే 8: భారత కమ్యూనిస్టులు విదేశీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని, కమ్యూనిస్టుపార్టీ తాను ఒక్క భారతీయ పక్షంగా భావించడం లేదని, అంతర్జాతీయ కమ్యూనిజానికి ఒక శాఖగా ఆ పార్టీ పనిచేస్తోందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డి నే డిక్కడ మాట్లాడుతూ తెలియజేశారు.

ఇక్కడికి 60 మైళ్ళ దూరంలోవున్న కోలారు బంగారుగనుల కార్మికుల నుద్దేశించి ప్రసంగిస్తూ, భారతీయ కమ్యూనిస్టులు చైనా విజయపరంపరలను ప్రోత్సహించడమేతప్ప, తమ స్వదేశాన్ని గురించి ఒక్కమక్కయినా మాట్లాడ లేదని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు. ఇది చాలా దురదృష్టకరమయిన విషయమని, ఎందుకల్లనంటే ప్రజాస్వామ్యంలో మనకు నమ్మకమున్నదని, వారికి మనం పూర్తి స్వేచ్ఛ, విమర్శనా స్వాతంత్ర్య మివ్వాలని కోరుకున్నామని అన్నారు. ఈ విధంగా చైనా, రష్యాదేశాలలో జరుగుతుందా? అని ప్రశ్నించారు. ఆ దేశాలలో ఏపార్టీ అయినా కమ్యూనిస్టుపార్టీని నిర్మూలించినట్లయితే, వాళ్ళు ఊసెత్తని గురించి మరచిపోవాల్సి వుంటుందని శ్రీ సంజీవ రెడ్డి ఉద్ఘాటించారు.

అన్నిటికన్నా దేశైక్యత ముఖ్యం

శ్రీ సంజీవ రెడ్డి ఇంకా యిలా అన్నారు:

వ్యవసాయ, పారిశ్రామికీకరణాలలో దేశం ఎంత అభివృద్ధిని సాధించినప్పటికి దేశైక్యత అతిముఖ్యమయిన విషయం. కాని, దురదృష్టంకొద్దీ అటువంటి ఐక్యతలు హుమయింది. భారతదేశం ఉత్తర సరిహద్దులలో వేలకొద్దీ చదరపు మైళ్ళ భూభాగాన్ని చైనా ఆక్రమించింది. కాని కొంతమంది భారతీయులే చైనా ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారు. దురాక్రమణ చేసినందుకు చైనాను నిందించడానికి బదులు భారతి కమ్యూనిస్టులు చైనా విజయాలను, ముఖ్యంగా అధికోత్పత్తి విషయంలో ఆకాశానికెత్తుతున్నారు. భారతదేశం కన్నా చైనా ఎకరానికి ఎనిమిదిరెట్లు ఆహారధాన్యాలు ఉత్పత్తిచేస్తోందని రెండేళ్ళ క్రిందట కమ్యూనిస్టులు చెప్తూండేవారు. కాని యిప్పుడు అక్కడి ప్రజలు కరువు కాటకాలతో బాధపడుతున్నారని, ఒక్కొక్కరికి రెండు ఔన్సుల ఆహారం మాత్రం లభ్యమవుతోందని మనం వింటున్నాము. అయినప్పటికీ మన అభివృద్ధిని గురించి కమ్యూనిస్టులు ఒక మంచి మాట కూడా అనడంలేదు. తాము భారతీయులమనే మాట వారు మరిచిపోయారు.

కమ్యూనిస్టులలో చైనా రష్యా వరాలు

కాంగ్రెసువాదులు పదవులకోసం పోరాడుతున్నారని చెపుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఒక పార్టీలో 'కలతలు' తప్పనిసరిగా వుంటాయి. కాని కమ్యూనిస్టుపార్టీ 'కలతలు' వీటన్నిటికన్నా మించినవి. ఒక వర్గం చైనాతరఫున మరొకవర్గం రష్యాతరఫున పోరాడుతున్నాయి. కాని కాంగ్రెసువాదులు దేశక్షేమం కొరకు వారిలో వారు పోరాడుతున్నారు. పదవులు లేకుండానే కమ్యూనిస్టులలో కలతలు వుంటే, ఇక పదవులలో వుంటే ఒకరి నొకరు పొడుచుకుని చంపుకుంటా వున్నది నిస్సందేహం.

కొన్నేళ్ళక్రిందట ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టులకు కొద్దిగా బలం వుండేది. ఎందుకల్లనంటే ప్రజలను వారు తప్పదోవన పట్టించారు. ప్రజలు ఒకసారి తమ పొరపాటును గ్రహించడంలో ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టులకుస్థానం లేకుండా పోయింది. మైనూరుకు మొత్తం మీద కమ్యూనిస్టుల చెడదలేదు. కాని కోలారు బంగారు గనులలో మాత్రం వారికి కొద్దిబలంకూడా ఎందుకు వుందో అర్థం కావడంలేదు. బహుశా యిక్కడ, తమ విచ్ఛిన్నకర కార్యకలాపాలను ప్రారంభించారేమో?

ఏదయితేనేమి, మీరు జాగ్రత్తగా వుండాలి. కమ్యూనిస్టులు మిమ్మల్ని వంచించగలరు. మీ సమక్షంలో పదవుల నధిష్ఠిద్దామని వారు చూస్తున్నారు. కమ్యూనిస్టుపార్టి భారతీయపార్టీ కాదు. మీరు కాంగ్రెసుకు వోటువెయ్యాలని లేకపోతే మరొక భారతీయపార్టీకి వోటు వెయ్యండి కాని కమ్యూనిస్టుపార్టీకి మటుకు వెయ్యవద్దు. దేశాన్ని అమ్మబోయేపార్టీకి మీరు వోటు వేయకూడదు!

శ్రీ సంజీవ రెడ్డి నోళ్ళ గంటసేపు గని కార్మికులతో గడపారు, వారి కష్టనిష్ఠురాలను విన్నారు. శ్రీ సంజీవ రెడ్డి తమ గాంధీ టోపీని తీసి కార్మికులకుంజేసి హెడ్‌డోర్‌ను కాస్సేపు తగిలించుకున్నారు.

శ్రీ సంజీవ రెడ్డి నేటిరాత్రి పండిపర్వతాలకు బయలుదేరి వెళ్లారు. బుధవారం వరకు అక్కడ విశ్రాంతి తీసుకుంటారు. అక్కడ కాంగ్రెసు నాయకులతో చర్చలు జరుపుతారు.

ప్రకటన

టంగుటూరు (గుంటూరు జిల్లా)లో

ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత భాగ్యతెపై విక్రయించుకొనుటకు శ్రీ పి. వెంకటేశ్వర్లు నియమింపబడినారు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

కావలెను

కాల్వలకు, పిల్కు వస్త్రములకు ఆర్డర్లు పొందుటకు ఏజెంట్లు కావలెను. కాంపిల్సు ఉచితము. M/s Bharat Knitting Works, Ludhiana.



విజయవాడలో పన్నుల వసూలు

కోర్టు దావాలవల్ల పెద్ద మొత్తాలు నిలుపుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 6: గత మార్చితో అంతమైన ఆర్థిక సంవత్సరంలో పురపాలక సంఘానికి 75% వరకు పన్నులు వసూలయినట్లు ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగ్ తెలిపారు. ఇంతకాలం పన్నులు గత పద్నాళ్లలోను వసూలు కాలేదట.

రిట్ పేయర్స్ సంఘం దావాల మూలంగా నాలుగులక్షల రూపాయల వసూలు నిలిచిపోయింది.

విద్యుచ్ఛక్తి బిల్లులు

గత మార్చి నెలలాఖరుకు పట్టణంలోని విద్యుచ్ఛక్తి పన్ను బకాయి రు 12 లక్షలను వసూలుచేసినట్లు పురపాలక ప్రత్యేకోద్యోగి తెలిపారు. పారిశ్రామిక సంస్థలు కెల్లించవలసిన పన్నుపై దావా జరుగుతోందనీ, దీనిలో పురపాలక సంఘం నెగ్గితే మరో రు 12 లక్షల వరకు వసూలు కావలసి ఉంటుందని కూడా ఆయన చెప్పారు.

ఇళ్లపన్నుల వసూళ్లలో దుర్వ్యయం జరగకుండా ఉండేందుకు నీకింద్రాబాదులోని శ్రీ ఆడిట్ విభాగాన్ని యీ సంవత్సరంనుంచి అమలుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిప్రకారం బిల్లుకలక్టరుకు డిమాండ్ నోటీసులు పూర్తిగా యిచ్చి, రసీదులు మాత్రం పరిమితంగా యిస్తారు. దీనివల్ల యీ వసూళ్లపై పర్యవేక్షణ సులభం కాగలదు.

గంగల కుర్రువేద ప్రవర్ధక సభలు

వేదములలో పరీక్షల నిర్వహణ, బహుమతిప్రదానం

ముంగండ, ఏప్రిల్ 24: ప్రాచ్య గోదావరీ వేద ప్రవర్ధక మహాసభలు 22, 22 తేదీలలో గంగలకుర్రు గ్రామంలో జరిగాయి. ఈ సందర్భంలో వేదపరీక్షలు నిర్వహించబడ్డాయి. ఉభయ గోదావరులకు చెందిన సుమారు 50 మంది పరీక్షలలో పాల్గొన్నారు. వ్యాకరణము! స్మార్తము; వేదములలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షకులు గా శ్రీ లంక వెంకటశాస్త్రి, శ్రీ చెరుకుమిల్లి కామాక్షధాన్లు వ్యవహరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు బ్రహ్మశ్రీ బులుసు అప్పన్నశాస్త్రి అధ్యక్షతవహించారు వేదప్రవర్ధకసభ అధ్యక్షుడు శ్రీ తాతా కామన్నదొర, బాలకవి శ్రీ వాదిణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి, భీమనరం సంస్కృత కళాశాల ఆచార్యుడు శ్రీ దర్భా సర్వేశ్వరశాస్త్రి ప్రభృతులు వేదకళపై ఆశీనులయ్యారు.

వేదశాస్త్రాలలో తొమ్మిది పన్నాలు పూర్తిచేసిన విద్యార్థులకు బహుమతులను కూడ సభవారు ఇచ్చారు, కొందరికి నూరు రూపాయలు; 2 70, 50, 25 రూ॥ చొ॥న బహుమతులిచ్చారు.

"హిందూమతము, దాని ఉద్ధరణా వ్యక్తిత్వ" గూర్చి శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రసంగించారు. వేదశాస్త్రములు, దాని విశిష్టత ఆచరించవలసిన పద్ధతులు, సాంప్రదాయము గూర్చి, శ్రీ దర్భా సోమేశ్వరశాస్త్రి ప్రసంగించారు. సభకార్యదర్శి శ్రీ దేవరకొండ సూర్యసుబ్రహ్మణ్యం, శ్రీ యాతులు త్సల్లా సుబ్రహ్మణ్యం, నుమదూరి అచ్యుతరామచంద్రమూర్తి; బులుసు అప్పన్నశాస్త్రి కూడ ప్రసంగించారు. అందరూ ఈ సంఘంలో చేరాలని విజ్ఞులు చేశారు.

విద్యార్థులకు, ఉచిత వసతి సౌకర్యాలు శ్రీ దువ్వూరి వెంకటపతి సోమయాజులు జమీందార్ ఏర్పాటుచేశారు.

రాజోవుసంవత్సరం కొత్తపేటలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దెందులూరి వీరభద్రం అధిపత్యాన వేదప్రవర్ధక సభలు జరుపుటకుకూడా సభవారు నిశ్చయించారు. వేదపండితుల స్వస్తివాచకాలతో సభ సమాప్తమయింది.



రవీంద్రనాథ్ టాగూర్ అనే డాక్యుమెంటరీచిత్రాన్ని ఢిల్లీలో విడుదలచేసినప్పుడు, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, డైరెక్టర్ శ్రీ సత్యజిత్‌రాయ్, డా॥ కేస్కర్‌లు దానికి హాజరైనారు. శ్రీ రాయ్ నెహ్రూకు, డా॥ కేస్కర్‌కు మధ్య కూర్చున్నారు.

'అన్నపూర్ణ' విజేతలకు అభినందనలు

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల ప్రశంస

న్యూఢిల్లీ, మే 8: అన్నపూర్ణ తృతీయ శిఖరారోహణలో విజయం గాంచినందుకు భారతీయ పర్వతారోహణ బృందాన్ని భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ అభినందించారు.

ఇంతవరకు అజేయంగా వుండిన అన్నపూర్ణ తృతీయ శిఖరం ఎత్తు 24858 అడుగులు.

"ఈ సాహసపూరితము, వుద్దేశపూర్వకమైన గవేషణాభావము యింకొక్కప్పుడు విజయాలు సాధించేందుకు భారతీయ యువకులను సదా ప్రేరేపిస్తుందని ఆశిస్తున్నాను. సురక్షితంగా మీ బృందము తిరిగి రావాలని కోరుతున్నాను." అని డా॥ ప్రసాద్ తమ అభినందన సందేశంలో పేర్కొన్నారు.

"అన్నపూర్ణపై విజయం గాంచినందుకు పర్వతారోహణ బృందం సభ్యులకు, నాయకునికి హృదయపూర్వక అభినందనలు" అని ప్రధాని శ్రీ నెహ్రూ తమ సందేశంలో పేర్కొన్నారు. మన విజయాలు ప్రత్యేకించి సాయుధ దళాలకు గర్వకారణములని మీరు తెలుసుకోగోరుతున్నాను. మీరంతా ఆరోగ్యంగా వున్నారని ఆశిస్తున్నాను. మీ కోసం ఎదురు చూస్తున్నాము." అని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ తమ అభినందన సందేశంలో పేర్కొన్నారు.

నాకా దళానికి చెందిన లెఫ్టినెంట్ యం. యస్. కోలి పర్వతారోహణ బృందానికి నాయకత్వం వహించారు. శ్రీ సోనామ్‌గ్యాట్ సో (ప్రథమ శ్రేణి భారతీయ పర్వతారోహకులు), ఒక 'షెర్పా' (కొండజాతి కూలివాడు) శ్రీ కోలి శనివారం సాయంత్రం 4-45 నంటలకు శిఖరాగ్రాన్ని చేరుకున్నారు.

నేటి సాయంత్రానికి లేక రేపటికి పర్వతారోహణ బృందము ఆధార శిబిరానికి చేరుకుంటుంది.

ప్రపంచంలో కెల్లా ఎత్తయిన శిఖరాల్లో 6 వదైన "చో ఓయు" అనే హిమాలయపర్వతశిఖరాన్ని శ్రీ సోనామ్ 1958 లో అధిరోహించారు. ఇది భారతీయ పర్వతారోహణ బృందానికి ప్రథమ విజయం. అన్నపూర్ణను అధిరోహించడం రెండవ విజయం.

అన్నపూర్ణ తృతీయశిఖరారోహణకు భారతీయ బృందం తలదంతువుగా క్రొత్తమార్గాన వెళ్ళవలసి వచ్చింది. ఏప్రిల్ 26 న చేసిన ప్రథమప్రయత్నం ఉన్నతమైన హిమపర్వం మూలంగా విఫలమైంది. పర్వతారోహణ బృందం ఆధార శిబిరంపై స్థానిక గ్రామీణులు దోపిడిదాడి జరిపారు. వెంటనే నేపాల్ ప్రభుత్వం అవసరమైన రక్షణను కల్పించింది.

పర్వతారోహణ బృందం సభ్యులు: లెఫ్టినెంట్ యం. యస్. కోలి (నాయకుడు), శ్రీ సోనామ్ గ్యాట్ సో, కెప్టన్ ఎ. బి. జంగల్‌వాలా, శ్రీ కె. పి. శర్మ (సిగ్నల్స్ చీఫ్ యోమన్), లెఫ్టినెంట్ బి. యస్. షేఖ్‌వాట్ (సాకాదళం), ఫ్లైట్ లెఫ్టినెంట్ పి. సి. దత్తోద్వేది, డా॥ ఎ. యస్. డి. నానావతి.

భారతీయ పర్వతారోహణ సంస్థ అధ్వర్యమున పర్వతారోహణ జరిగింది.

అన్నపూర్ణ పర్వతశిఖరాలు నాలుగిటిపై యిప్పటికి విజయం సాధించినట్లే. అన్నపూర్ణ ప్రథమశిఖరం (26,504 అడుగులు)ను 1950 లో ఫ్రెంచి బృందం అధిరోహించింది. 26014 అడుగుల ఎత్తుకల ద్వితీయ శిఖరాన్ని గత సంవత్సరం బ్రిటిష్-భారత్-నేపాల్ పర్వతారోహకుల సంయుక్తబృందం అధిరోహించింది. అన్నపూర్ణ చతుర్థశిఖరాన్ని 1955 లో జర్మన్ బృందం అధిరోహించింది.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఏదో ఒకటి చేసితీరతాడు

పాక్ అధ్యక్షుడు ఆయూబ్ వెదిరింపు

కరాచీ, మే 8: కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొనటానికి పాకిస్తాన్ సౌహార్దమైన ప్రతిపాదనను వినియోగించుకొంటుందని అధ్యక్షుడుఆయూబ్ ఖాన్ అన్నారు.

వాయవ్య సరిహద్దు ప్రాంతంలోని పైరాబాద్‌లో పత్రికలవారితో ప్రసంగిస్తూ ఆయన ఇంకా అట్లాఅన్నారు:

ఈ తిగాదావిషయంలో పాకిస్తాన్ చేతులుముడుచుకొని కూర్చోజాలదు. ఏమిజరిగేదీ ఖచ్చితంగా ఇప్పుడు మేము చెప్పజాలనప్పటికీ, పరిష్కారానికి ఏదోఒకటి చేసితీరవలసివుంది.

దీనిసరించి భద్రతామండలిలో ప్రస్తావిస్తారా అని అడగగా 'వేచి చూడండి' అని ఆయన సమాధానం చెప్పారు.

పాకిస్తాన్ సరిహద్దుప్రాంతంలోని బజోర్ దగ్గర ఆఫ్ఘన్ సైనికదళాలు సమీకృతమై వున్నాయని అంటూ, అది సరహద్దును ఉల్లంఘించేటట్లయితే 'దృఢమైన చర్యలు' తీసుకొంటామని కూడా అయూబ్ ఖాన్ అన్నారు.

ముస్లిం మహాసభ ఉద్యమం

'కాశ్మీరి విమోచనోద్యమాన్ని పునఃప్రారంభించేందుకు తమ సంస్థ కార్యవర్గం ఒకతేదీని నిర్ణయిస్తుందని కాశ్మీరు ముస్లిం మహాసభ అధ్యక్షుడు అబ్దుల్ ఖయూమ్‌ఖాన్ ఇటీవలఅన్నట్లు తెలిసింది.

కాలం కాశ్మీరీలకు ప్రతికూలంగా మారిపోతున్నదనీ, కనుక 'విమోచనోద్యమం' ప్రారంభించేందుకు పూనుకోవాలనీ ఆ మహాసభ దరిమిలా శ్రీ అబ్బాస్‌ను అర్థించింది.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లి॥

(స్థాపితము: డిసెంబరు 1911)

ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలోకెల్ల పెద్దది

హెడ్ ఆఫీసు: మహాత్మాగాంధీ రోడ్, ఫోర్ట్, బొంబాయి-1.

	రు.
అనుమతించిన మూలధనము	6,30,00,000
వసూలైనదనము	5,77,50,000
వెచ్చించిన ధనము	3,15,00,000
రిజర్వుఫండు, ఇతర రిజర్వులు 31-12-1960 నాటికి	4,15,79,722
డిపాజిట్లు	2,00,07,37,976

డైరెక్టర్లు:

శ్రీ సర్ హోమి మోడి కె. బి. ఇ. (ఛైర్మన్)
శ్రీ కువర్‌జి హార్మస్‌జీ భాభా (వైస్ ఛైర్మన్)
శ్రీ ధరంపే మూల్‌రాజ్ ఖటావ్
శ్రీ సి. పి. వాడియా, శ్రీ చిమన్‌లాల్ బాపాలాల్ పరేఖ్
సర్ జంషెట్‌జీ జీజీభాయ్. (బారెనెట్)
హిస్ హైనెస్ సర్ జీవాజీరావు మాధవ్‌రావు సిందియా, జి. సి. యస్. ఐ., జి. సి. ఐ. ఇ., గ్వాలియర్ మహారాజా
శ్రీ జయ్‌కృష్ణ హరివల్లభదాస్
శ్రీ షియవక్స్ సోరాబ్జీ ఖంబాట.

ఆకర్షణీయమైన రేట్లలో ఫిక్సెడ్ డిపాజిట్లు ఒకటి నుండి అయిదు యేండ్ల వరకు అంగీకరింపబడును. వివరములు మా ఆఫీసులో దేనినుండియైన పొందవచ్చును.

ఇండియా, పాకిస్తాన్, బర్మాలలోని ప్రధాన వ్యాపార కేంద్రము లన్నింటిలో బ్రాంచీలు, పే ఆఫీసులు గలవు.

లండన్ బ్రాంచి: 159, ఫెంచర్‌చర్చ్ స్ట్రీట్, లండన్, ఇ. సి. 3.

న్యూయార్కు ఏజెంట్లు: మార్టన్ గారంటీ ట్రస్టు కంపెనీ, న్యూయార్క్, చేస్ మన్‌హాటన్ బ్యాంకు.

ఎన్. కే. కరంజియా, జనరల్ మేనేజరు.

SISTAS-CB-14

గుండకం దొంగ

ఎగుమతికి యత్నం: 7 గురి అరెస్టు

కాకినాడ, మే 4: మొన్నటి రాత్రి, కాకినాడ సముద్ర తీరంలో, 62 బస్తాల గంధకం, కొంగతనంగా, ఎగుమతికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం రాగా, కాకినాడ టవున్ సర్కిల్ యిన్‌స్పెక్టర్ శ్రీ సింగరాజు, సబ్‌యిన్‌స్పెక్టర్లు ఎ. సోమరాజు, ఎస్. వి. సోమరాజు గార్లు ఇళ్ళి ఆ సరుకును స్వాధీనం చేసుకొని, 7 గురిని అరెస్టుచేశారు. దర్యాప్తు జరుగుతున్నది. (స్వ. వి.)

పదాతి దళాధిపత్యం జనరల్ ధాపర్ స్వీకారం

న్యూఢిల్లీ, మే 8: జనరల్ పి. ఎన్. ధాపర్ ఇవ్వాళ పదాతి దళాధిపత్యం స్వీకరించారు.

ఇంతకుముందు జనరల్ కె. ఎస్. తిమ్మయ్య ఈ పదవిలోవున్న విషయం తెలిసిందే. వారు పదవీవిరమణ చేశారు.

కిసాన్ యాత్రా స్పెషల్ హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్, మే 8: గుంటూరు, కృష్ణా, నెల్లూరు, కర్నూలు జిల్లాలనుండి వాలంటు వందలమంది కిసానులు భారత్ సందర్శనీ యాత్రా సందర్భమున మొదటి సుజలీ హైదరాబాద్ చేరారు. వీరు 63 రోజులు దేశములోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారు.

ప్రత్యేక రైలు మే 9 వ తేదీన గుంటూరులో బయలుదేరింది. వీరు మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, కాశ్మీరులలోని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను పరిశీలిస్తారు.

నికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంమీద ప్రణాళికల మంత్రి శ్రీ వి. రంగారెడ్డి గారితులతో మాట్లాడుతూ ఈ పర్యటనవల్ల దేశములో జరిగిన అభివృద్ధిగూర్చి తెలుసుకొనుటకు అవకాశము లభించగలదని చెప్పారు.

కిసాన్ స్పెషల్ ఇవాళ బయలుదేరి పూనా వెళ్ళింది.

ప్రభుత్వ డాక్టరుగా 12 ఏళ్ల మోసం కేసు

ముద్దాయికి రెండేళ్ల కఠినశిక్ష ఖాయం

రాజమండ్రి, మే 6: కొరముక్కల కృష్ణమూర్తి (డా. కొజ కృష్ణమూర్తి అనేపేరుతో భీమవరం ప్రభుత్వాసుపత్రిలో డాక్టరుగావుండి 1959 లో అరెస్టుచేయబడిన వ్యక్తికి) మోసపు పేరుతో వ్యవహరించినందుకుగాను రాజమండ్రి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ కె. సామ్యూల్ 2 సంవత్సరాల కఠిన శిక్ష విధించారు.

ఆతీర్పుపై సదరు కృష్ణమూర్తి తూర్పుగోదావరి జిల్లా జడ్జి కోర్టులో అప్పీలుచేయగా అదనపు జిల్లాజడ్జి శ్రీ అక్కిన ప్రగడలక్ష్మీనరసింహారావు విచారించి, "18 సంవత్సరాలు వైద్యశాస్త్ర పట్టభద్రుడుగా విజయవంతంగా మోసం చేయగలిగినవ్యక్తి తెలివితేటలూ సామర్థ్యమూ కలిగి ప్రజాదరణపొందుటప్రశంసనీయమే. కాని అతడు చేసిన నేరము తుచ్ఛమైనదిగానిది. నేరం ఐలికి తీసిన ఉద్యోగి శ్రీ సి. చెన్నకృష్ణయ్య (సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు) కృషి మరింత ప్రశంసనీయం" అంటూ సదరు కృష్ణమూర్తికి రెండుసంవత్సరాల కఠినశిక్ష ఖాయంచేస్తూ తీర్పుఇచ్చారు. (స్వ. వి.)

మాస్కోలో విశ్వకవి జయంతి

మాస్కో, మే 8: విశ్వకవి రవీంద్రనాథ టాగూర్ శతజయంత్యుత్సవం మాస్కోలోని బోల్షాయ్ థియేటర్‌లో నేటి రాత్రి అతి వైభవంగా జరుపబడింది.

అక్కడికి హాజరయినవారిలో అనేకమంది కవులు, గాయకులు, భారత రాయబార కార్యాలయానికి చెందిన ఉన్నతోద్యోగులు అనేకమంది వున్నారు.

ప్రముఖ రష్యన్ రచయిత శ్రీ నికోలాయ్ టికోనోవ్ మాట్లాడుతూ సాంస్కృతికాభివృద్ధిచరిత్రలో ఈదినం మహత్తరమైనదిగా వర్ణించారు.

ఈ సందర్భంలో ప్రసంగించినవారిలో సోవియట్ శాస్త్రజ్ఞుడికి చెందిన ప్రపంచ సాహిత్యసంస్థ డైరెక్టర్ శ్రీ ఇవాన్ అనిసిమోవ్, సోవియట్ చరిత్రకారుడు శ్రీ అలెగ్జాండర్ గూచిర్, టాగూర్ గేయాలకు సంగీతం సమకూర్చిన శ్రీ సిద్ధి, చిలసన్యన్ మొదలయిన ప్రముఖులున్నారు.

టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన పనులకుగాను అనంతపురం సర్కిలు వ. వ. శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు, అనంతపురంలోని తమ కార్యాలయంలో బిడిబిడిగా సీలువేసిన టెండర్లను స్వీకరిస్తారు.

క్రమ సంఖ్య	పనిపేరు	టెండరుతోపాటు చెల్లించవలసిన బయానా ధనం డిపాజిట్లు
	తుంగభద్ర హైలెవెల్ కెనాల్ పథకానికి సంబంధించిన మధ్యపెన్నార్ రెగ్యులేటర్ ఆనకట్టయొక్క యీ క్రింది బ్లాకులలో రాతి పనుల నిర్మాణం:	
1.	స్పిల్ వే బ్లాకు నెం. 6, ఎల్. ఎస్. 3170-3270 ల మధ్య, ఇఎల్ 1125.00 వరకు	రూ. 6,500
2.	స్పిల్ వే బ్లాకు నెం. 7, ఎల్, ఎస్. 3270-3355 ల మధ్య, ఇఎల్ 1125.00 వరకు	రూ. 5,500
3.	స్పిల్ వే బ్లాకు నెం. 8, ఎల్. ఎస్. 3355-3385 ల మధ్య ఇ. 1125.00 వరకు	రు. 2,000
4.	నాన్‌స్పిల్ వే బ్లాకు నెం. 14, ఎల్. ఎస్. 2480-2600 ల మధ్య, ఇఎల్. 1125-00 వరకు	రు. 4,200

టెండరు వివరాలనూ, ప్లానులు, షెడ్యూళ్ళలోనూ నిర్ణీత ఫారములను, అనంతపురం సర్కిలు వ. వ. శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం మేనేజరువద్దనుంచి, 1961 మే 19 వ తేదీ లగాయతు 25 వ తేదీవరకు ఆఫీసులు తెరిచివుండే రోజులలో, పనివేళలలో దరఖాస్తుతోపాటు సెట్టు ఒక్కంటికి అముకం వున్నలోపుగా రు. 10-20 వ. పైలు దాఖలుచేసి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడదు. టెండరుతోపాటు పైన ప్రతిపనికి ఎదురుగా పేర్కొన్న మేరకు బయానాసొమ్ము చెల్లించాలి.

కంట్రాక్టు పద్ధతి: కె 2

(సం)
వ. వ. శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు తరఫున,
అనంతపురం సర్కిలు, అనంతపురం.

'పట్టుకురుపువ్యాధి వస్తుందని పారిశ్రామికాభివృద్ధి ఆగదు'

కారణాలు అన్వేషించి, వ్యాధిని అదుపు చేసేందుకుయత్నించాలని నెహ్రూ హితవు

కలకత్తా, మే 8: పారిశ్రామిక అభివృద్ధివల్ల ఊపిరితిత్తుల పుట్టకురుపువ్యాధి ప్రజలలో క్రమంగా వ్యాపించవచ్చునని ఆందోళనను కొందరు వ్యక్తపరచారు. ఈ ఆందోళనవల్ల దేశ పారిశ్రామికాభివృద్ధి ఆగదు. అని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

చిత్తరంజన్ కాన్సర్ (పుట్టకురుపు) ఆస్పత్రిలో "టెలి కోబాల్ట్ చికిత్సా విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ" ధనికులకు, పేదలకు మధ్యకల వ్యత్యాసాన్ని తగ్గించడం మాధ్యేయం. పారిశ్రామికాభివృద్ధివల్ల ఊపిరితిత్తుల పుట్టకురుపువ్యాధి ఎక్కువైతే, అందుకు కారణాలను మనము అన్వేషించి, దానిని నిరోధించాల్సి వుంది.

ప్రారంభించబడినప్పటినుండి 'సేవా సదన్'తో నాకు ఒక విధంగా సంబంధముంది. ఆస్పత్రి వివిధ భాగాలను నేడు దర్శించాను. నేడిక్కడ వుండి, అభివృద్ధిని సాధించినందుకు ఈ ఆస్పత్రిని అభినందించడం నాకు చాలా సంతోషకరమే అని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆస్పత్రి ప్రభాకారి కాలిబాబు మిత్రి ప్రధాని శ్రీ నెహ్రూ తదితరుల ఆహ్వానిస్తూ యిలా చెప్పారు! "1950లో ప్రారంభించబడినప్పటినుండి 35201 మందినిఆస్పత్రివైద్యులు పరీక్షించారు. వీరిలో 16634 మంది పుట్టకురుపు వ్యాధిగ్రస్తులని తేలింది. కొన్ని రకాల పుట్టకురుపువ్యాధి యితర దేశాలలో కంటే భారత్‌లో ఎక్కువ. పాశ్చాత్య దేశాలలోకంటే ఊపిరితిత్తులకు వచ్చే పుట్టకురుపువ్యాధి భారత్‌లో చాలా తక్కువ. పరిశ్రమల అభివృద్ధితో యీ వ్యాధి వ్యాప్తి ఎక్కువ అవుతుందని భావించారు."

కిసాన్ యాత్రా స్పెషల్ హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్, మే 8: గుంటూరు, కృష్ణా, నెల్లూరు, కర్నూలు జిల్లాలనుండి వాలంటు వందలమంది కిసానులు భారత్ సందర్శనీ యాత్రా సందర్భమున మొదటి సుజలీ హైదరాబాద్ చేరారు. వీరు 63 రోజులు దేశములోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారు.

ప్రత్యేక రైలు మే 9 వ తేదీన గుంటూరులో బయలుదేరింది. వీరు మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, కాశ్మీరులలోని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను పరిశీలిస్తారు.

నికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంమీద ప్రణాళికల మంత్రి శ్రీ వి. రంగారెడ్డి గారితులతో మాట్లాడుతూ ఈ పర్యటనవల్ల దేశములో జరిగిన అభివృద్ధిగూర్చి తెలుసుకొనుటకు అవకాశము లభించగలదని చెప్పారు.

కిసాన్ స్పెషల్ ఇవాళ బయలుదేరి పూనా వెళ్ళింది.

మీ యింట్లో నొప్పి అనే మాట లేకుండా చేయుటకు...


'బహిష్టు రోజులు'
తలనొప్పి
ఒళ్లనొప్

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ వైశాఖ బ॥ ఏకాదశి
1961 సం॥ మే 10 బుధవారం
బు॥ ఏకాదశి రా. 2-49; పూర్వాభాద్ర సా. 5-28 వర్జ్యం రా. 2-58 ఉ4-25 కు;
బు॥ ద్వాదశి మే 11 గురువారం
గు॥ ద్వాదశి రా. 1-56; ఉత్తరాభాద్ర సా. 4-45; వర్జ్యం తె. 4-26 ల॥

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొపరించిన
కరవర యప్రియము తన మనంబున కగు
పొరులను నవి పేయుటనికి
పరాయణము పరమధర్మపథముం డెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ వైశాఖ బ॥ ఏకాదశి
బుధవారం

ప్రత్యేక రైల్వే మండలం

ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక రైల్వేమండలం కావాలన్న కోరిక ఇవ్వాళ్టిదికాదు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పటినుంచి రైల్వేమండలాలను ఏర్పాటు చేసిన దగ్గరనుంచి వున్నది. అయితే ఆంధ్ర ప్రభుత్వం తక్కిన అన్నికోరికలకువలెనే ఈ కోరికనుగూడా కేంద్రంలో ఎవ్వరూ ఖాతరు చేయడంలేదు. ఇందుకు కారణం పరమ దురూహ్యమై కన్పిస్తున్నది.

తిరిగి ఈ నెల 6 వ తేదీనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి ప్రత్యేక రైల్వేమండలం ఏర్పాటు నుగురించి మరో విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తిగూడా తక్కిన విజ్ఞప్తులకువలెనే అవుతుందో లేక పోతే, ఆలకింపబడుతుందో చూడవలసి వున్నది.

ప్రత్యేక రైల్వేమండలం అంటూ లేకపోవడంవల్ల, రాష్ట్రంచాలా ఇబ్బందులకు లోను కావలసి వస్తున్నది. ఎందుచేతనంటే ఈ ప్రాంతం అంతా ఒక రైల్వే మండలం క్రింద లేదు. కొంత దక్షిణ రైల్వేమండలంలో, మరి కొంత కేంద్రరైల్వేమండలంలో, కొంత ఆగ్నేయ రైల్వేమండలంలో ఇట్లా విభాగం అయి వుంది. అందువల్ల పనులు జరగాలంటే, మూడు ముఖాలుగా పరుగులు పెడుతూ వుండవలసి వస్తున్నది. మరి ఈ రైల్వేమండలాల తాలూకు ఆలోచనలన్నీ ఒక్కతీరుగా వుండవు. ఎందులో ఎవరి పలుకుబడి అధికమైతే పనులు అట్లా జరుగుతూ వుంటాయి. ఫలితం: ఆంధ్రప్రదేశ్ యోగక్షేమాలు పూర్తిగా గుంటనుపెట్టి గంటను వాయించబడుతున్నాయి.

ముఖ్యంగా రైలు ప్రయాణాల విషయంలో, రైళ్ల ఏర్పాట్ల విషయంలో రాష్ట్రప్రజల అవసరాలు ఏమిటి? వారికి వీలుగా వుండాలంటే, రైళ్లను ఎట్లా నడపాలి; ఏ విధంగా నడపాలి? మొదలైన విషయాలన్నీ, ప్రజలతోను, ప్రాంతంతోను, సంబంధంలేని ఎక్కడో నిర్ణయింపబడుతూవుండి, అందువల్ల రాష్ట్రప్రజకు ఇబ్బంది అన్నదితప్ప, రైలు ప్రయాణంలో సుఖం అన్నది లేకుండా పోతున్నది. మద్రాసు రాష్ట్రాన్ని తీసుకుచూస్తే, టెన్నెవెల్లి ఎక్స్ప్రెస్ అని, మధుర ఎక్స్ప్రెస్ అని ధనుష్కోడి ఎక్స్ప్రెస్ అని, ఇట్లా ఆ రాష్ట్రంలోని, ముఖ్య ప్రాంతాలకు, మద్రాసునగరం నుంచి బళ్ళు బయలుదేరడం వుంది. మద్రాసునుంచి మద్రాసు రాష్ట్రంలోని అన్నిముఖ్యపట్టణాలకు ప్యాసింజర్లు, ఎక్స్ప్రెస్ బళ్ళు నడుస్తున్నాయి. కాని ఆంధ్రప్రదేశ్ ను తీసుకుచూస్తే ఒక ముఖ్యప్రాంతంనుంచి ఇంకో ముఖ్యప్రాంతానికి ఇన్ని బళ్ళు నడవడంగాని, ఇన్ని ఏర్పాట్లుగాని వుండవు. బెజవాడనుంచి మద్రాసుకు, బెజవాడనుంచి హైద్రాబాదుకు, బెజవాడనుంచి వాల్తేరుకు సరాసరి బళ్ళేగాని ప్రత్యేకమైన బళ్లు ఏమీ లేవు. కారణంగా ఆయాస్టేషన్ల మధ్య జనం సరాసరి బళ్లలో చోటు దొరక్క ఇబ్బందులు పడటమేగాక, రైళ్ళువట్టి బండెలదొడ్లనతుగా తయారైపోతున్నాయి. ఈ కష్టం అంతా ఎందుకు ఏర్పడుతున్నదంటే రైల్వేమండలాల విభజన పరమ అర్థరహితంగాను, పరిస్థితులకు ప్రజల యోగక్షేమాలకు బాధకంగాను వున్నందువల్ల ఏర్పడుతున్నది.

ఇక్కడ ఇంకో విచిత్రం ఏమంటే, అన్నిరంగాలలోను వికేంద్రీకరణం సంగతినిగూర్చి మాట్లాడుతున్నారు గాని, ఈ రైల్వే వ్యవహారంలో అట్టి మాటలకు, సిద్ధాంతాలకు తావు కన్పించడంలేదు. ఎక్కడ వికేంద్రీకరణం వున్నాలేకపోయినా ఈ రైల్వే రంగంలో ముఖ్యంగా వికేంద్రీకరణం అవసరంగా కన్పిస్తున్నది. పైగా ఈ రైల్వేల యాజమాన్యంలో రాష్ట్రాలకు తావులేకుండా చేయడంగూడా ఎంతమాత్రం బాగుండలేదు. రాష్ట్రాలకు ఈ పరిపాలనా వ్యవహారంలో స్థానం అంటూవుంటే, దేశం అవసరాలు ఏమో రాష్ట్రాల అవసరాలు ఏమో, ఇప్పటికన్నా ఉచితమైన పద్ధతిని కేంద్రానికి అర్థం అయివుండేది. అట్టి వికేంద్రీకరణము జరక్క రైల్వేల యాజమాన్యంలో రాష్ట్రాలకు స్థానంలేక, ఇబ్బందులు పరిస్థితి అందరికి అయిన ఎవరికీ కాని పద్ధతిలో సాగుతున్నది. ముఖ్యంగా, ఆంధ్రప్రదేశ్ విషయంలో ఈ పరిస్థితి ఇట్లా వుంది. అందువల్లగూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న "కేంద్ర తూర్పు రైల్వే మండలం" ఏర్పాటు చేయడం యోగ్యమై కన్పిస్తున్నది.

ప్రత్యేక రైల్వేమండలం ఏర్పాటు విషయంలో ఒక ప్రత్యేక రైల్వేమండలం అంటూ లేకపోవడంవల్ల, రాష్ట్రంచాలా ఇబ్బందులకు లోను కావలసి వస్తున్నది. ఎందుచేతనంటే ఈ విషయంలో ఈ పరిస్థితి ఇట్లా వుంది. అందువల్లగూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న "కేంద్ర తూర్పు రైల్వే మండలం" ఏర్పాటు చేయడం యోగ్యమై కన్పిస్తున్నది.

వచ్చే ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం

అఖిలభారత కాంగ్రెస్ సంఘంలో సోషలిస్టువర్గం పతిపాదించే తీర్మానం

న్యూఢిల్లీ, మే 8: వచ్చే ఎన్నికలలో పోటీచేయటానికి అభ్యర్థులను నిర్ణయించటంలో అఖిలభారత కాంగ్రెస్ సంఘం కొన్ని సూత్రాలను ఆమోదించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించటానికి కాంగ్రెస్ సామ్యవాదవర్గంవారు (సోషలిస్టు ఫోరమ్) నోటీసు యిచ్చింది.

మే ఆఖరువారంలో దుర్గాపూర్ వద్ద జరుగనున్న అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశం యీ తీర్మానాన్ని చర్చిస్తుంది. ఇందులో ఎనిమిది అంశాలు ఉన్నాయి.

సామ్యవాద కార్యక్రమాన్ని అమలు జరపటానికి అనుసరించవలసిన ప్రాతిపదిక సూత్రాలు, విధానాలపై అభ్యర్థి భావాలను తెలుసుకొనేందుకు వీలుగా యీ సామ్యవాదవర్గం ఒక ప్రశ్నావళిని రూపొందిస్తుంది.

రాజ్యసభలోను, రాష్ట్ర శాసన మండలులలోను కనీసం 20 శాతంస్థానాలను గొప్ప మేధావంతులు, ప్రతిభాశాలురు అయిన వారికి ప్రత్యేకించవలసినదిగా యీవర్గం అఖిలభారతకు సూచిస్తున్నది.

ప్రస్తుతసభ్యులు ఖాళీ చేయవలసిన మూడవవంతు స్థానాలను మామూలుగా 'యువకులైనవారికి' ఇవ్వాలని కూడా సామ్యవాదవర్గం కోరుతున్నది.

సాంఘిక ఆర్థిక సంస్థలలో పార్టీ సిద్ధాంతాలను, విధానాలను ప్రతిపాదిస్తే కాంగ్రెసు వారులకు కాంగ్రెసు టిక్కెట్టు ఇవ్వరాదనీ, ముఖ్యంగా పరిశ్రమలు, వ్యాపారము ఇంకా ఇతర వృత్తులలో సభ్యులుగాఉన్న వారి విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలనీ కాంగ్రెసు సామ్యవాదవర్గం సూచిస్తున్నది.

స్వతంత్రంగాపని చేస్తున్న కాంగ్రెసు కార్యకర్తలకు న్యాయం చేకూరేటట్లు కాంగ్రెసు ఎన్నికలసంఘం చూడాలనీ, బలిష్ఠమైన వర్గాల ఔదాసీన్యంవల్ల అలాంటి కార్యకర్తలు ఎన్నికల్లో ప్రశోభించటానికి స్వయంగా కృషిచేసుకొనవలసిన అవసరం ఏర్పడకుండా, ఎన్నికలసంఘం వారి విషయంలో ప్రత్యేకబాధ్యత వహించవలసిన ఉంటుందని యీ తీర్మానం పేర్కొంటున్నది.

భారతి ఐక్యతను కాపాడటానికి తీవ్రంగా కృషి సాగిస్తామనీ, కుల, మత బేధాలలాంటి విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటిస్తామనీ అఖిలభారత కాంగ్రెసు యీ అభ్యర్థులచేత ప్రమాణం స్వీకరింపజేయాలని గూడా సామ్యవాద వర్గం తన తీర్మానంలో సూచించింది.

పంచాయతీలు, సహకార సంఘాలు, కుటీర పరిశ్రమలాంటి సాంఘిక కార్యకలాపాలలో లాగా పనిచేసిన వారికి ప్రాధాన్యం యివ్వాలని గూడా కాంగ్రెసు సామ్యవాదవర్గం అఖిలభారత కాంగ్రెసుసంఘాన్ని కోరుతున్నది.

రాష్ట్రపతి వేసవి మకాము

భోపాల్, మే 8: రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ వేసవిలో ఒక పక్షంరోజులు పాచ్ మారీలో మకాము చేస్తారు. ఈ 25 న వారు పాచ్ మారీ వస్తారని తెలిసింది.

కోక్విల్ హాత్ విల్లీ సభకు కమిటీటూ పాల్గొనాలనికసమబూ ఆదేశం

లియోపాల్డ్ విల్లీ, మే 9: కోకిల్ హాత్ విల్లీ మహాసభలో పాల్గొనవలసినదిగా శ్రీ కిడియోఫాస్ కసవుబూ కోరినట్లు తెలియవచ్చింది. శ్రీ కమిటాటూ లియోపాల్డువిల్లీ రాష్ట్ర ప్రభుత్వ అధ్యక్షుడు సమైక్య ఆఫ్రికా పార్టీ నాయకుడు.

కోకిల్ హాత్ విల్లీ మహాసభలో పాల్గొనటానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ శ్రీ కమిటాటూ వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీ కసవుబూ పైవిధంగా తెలియజేశారు.

లియోపాల్డువిల్లీ, స్టాన్లీ విల్లీ మధ్య సామరస్యంకోసం శ్రీ కమిటాటూ కృషి చేస్తున్నారు.

శ్రీ కమిటాటూ ఒక సమితి శిబిరంలో దాగి ఉంటున్నట్లు కనిపిస్తున్నది.

కాంగోలో సైన్యం: బెల్జియమ్ ప్రకటన

బ్రస్సెల్స్, మే 9: కాంగోలో సైన్యాన్ని పునర్వ్యవస్థీకరించటం కోసం, విదేశాంగమంత్రి శ్రీ పాల్ హెన్రీ స్పాక్, అధ్యక్షుడు కసావుబూతో ఒక పథకం తయారు చేశారన్న వార్తలను బెల్జియన్ విదేశాంగశాఖ ఖండించింది.

ఈ వార్తలు కేవలం నిరాధారమైనవని బెల్జియన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

కోక్విల్ హాత్ విల్లీకి సరసింహన్ రాక

లియోపాల్డువిల్లీ, మే 8: సమితిరాజకీయ వ్యవహారాల సహాయ కార్యదర్శి శ్రీ సి. వి. నరసింహన్ నేడు కాంగో నాయకులు సమావేశమవుతున్న కోక్విల్హాట్ విల్లీకి బయలుదేరి వెళ్ళారు. కసవుబు, తిదితిర మంత్రులను కలుసుకుంటారు. కాంగోలో యదార్థ పరిస్థితుల గురించి సాక్ష్యం సేకరణకై శ్రీ నరసింహన్ సమితి తరఫున ఇక్కడవున్నారు.

గత నెల 28 న కాంగోలో సైన్యాలు, పౌరులు, కలసి ఫ్రాంక్విల్లేలో ఘనా సైన్యాలను చుట్టుముట్టారని, మరణించిన 30 మంది సైనికులను పంపివేశారని ఘనా అధికారులు నేడు ప్రకటించింది. ఘనా సైన్యాలు కాల్పులు చేయలేదని, ఇది కేవలం హత్యఅనీ వివరించింది. కాల్పులు చేసేందుకు స్వేడిష్ అధికారి ఉత్తర్వు లివ్వలేదని, బ్రిటిష్ సెకండ్ లెఫ్టినెంట్ తన ఆయుధాన్ని కూడా వదిలేసి, స్నేహపూర్వకంగా వ్యవహరించబోయాడని, వారినికూడా వధించివేశారని తెలిపింది.

న్యూంజూవద్ద కటాంగా సైన్యానికి చెందిన 7 గురు శ్వేతజాతి సైనికులను సమితి అధికారులు నిర్బంధంలోకి తీసుకున్నారు. వీరిని లియోపోల్డ్ విల్లీకి పంపుతారు. [illegible] విదేశీ సైనికులు 40 మంది దాకా అక్కడ వున్నట్లు తెలిపారు.

షోంబే విడుదల
యోలోకు హామర్ షెల్డ్ జబాబు

సమితికార్యాలయం (న్యూయార్క్), మే 9: కటాంగా అధ్యక్షుడు మోంబే 'న్యాయసమ్మతమైన ప్రయోజనాలను కాపాడటానికి తనకు సాధ్యమైన చర్యలన్నిటినీ తీసుకున్నట్లు సమితి కార్యాలయం నిన్న ప్రకటించింది.

శ్రీ షోంబేను విడుదల చేయించవలసినదిగా 'కాంగో రిపబ్లిక్ (వనుకటి క్రింది) అధ్యక్షుడు పుల్ బెర్ట్ యోలో గతవారం చేసిన విజ్ఞప్తికి సమాధానంగా శ్రీ హామర్ షెల్డ్, ఈ విషయం తెలియబరచారని సమితి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

బెంగాలీ సంఘంలో రవీంద్ర జయంతి

మద్రాసు, మే 8: త్యాగరాయనగరులోని బెంగాలీసంఘంవారి యాజమాన్యమున జరిగిన రవీంద్రుని జయంత్యుత్సవములో మాట్లాడుతూ శ్రీమతి రుక్మిణీదేవి అంతర్జాతీయ సౌభ్రాతృత్వముకోసము టాగూరు చేసిన కృషిని వివరించారు.

ఉత్సవ నిర్వహణసంఘం అధ్యక్షుడు శ్రీ బి. సేన్ గుప్తా టాగూరు రచనలలోని అంతరార్థమును గ్రహించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. శ్రీ కె. చంద్రశేఖరన్ పిల్లలఎడ టాగూరు ప్రేమను గూర్చి మాట్లాడారు. శ్రీ టి. ఎస్. రామస్వామిఅయ్యరు టాగూరును జ్ఞానయోగి' గా వర్ణించారు.

దేశము దాస్యములోవున్నదో జులలోనే టాగూరుకు విశ్వకీర్తి లభించటం గమనించదగినదని శ్రీ వి. కే. నరసిమహం చెప్పారు. శ్రీ యస్. ఆర్. దత్తా మందనము లర్పించారు.

స్వయంనిర్ణయ సూత్రంద్వారా అల్జీరియా సమస్య పరిష్కారం

ఫ్రాన్సు అధ్యక్షుడు డీగాల్ ప్రకటన

పారిస్, మే 8: అల్జీరియా వ్యవహారాన్ని తేల్చివేసుకోవాలి, అందుకు వాస్తవికమైన వికేకమార్గం స్వయంనిర్ణయాధికారమే అని అధ్యక్షుడు చార్లెస్ డిగాల్ ఇవ్వాళ మళ్ళీ స్పష్టంగా ప్రకటించారు.

దేశాన్ని అంతనీ వుద్దేశించి రేడియో, టెలివిజన్ల ద్వారా ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు: ఎలియస్ లో అల్జీరియా జాతీయ నాయకులతో ఆదివారం ఫలితవ్యాన్ని గురించి సమగ్రంగా చర్చించ తలపెట్టాము. సౌభాగ్యమైతే, ఫ్రాన్సు అల్జీరియాలమధ్య నిరాటంకమైన సాహచర్యం వుండే విధంగా ఒక ఒప్పందం ఏర్పరుచుకోవాలని ఆశిస్తున్నాము. అక్కడి ప్రజలే కనుక ఇటువంటి సాహచర్యం తిరస్కరించి, వైరిపోవటానికి నిశ్చయించేటట్లయితే ఫ్రాన్సు అందుకు అడ్డు నిలవదు. అయితే తనను నమ్మి కొన్న తన బిడ్డలను వదిలిపెట్టరు కూడాను. అప్పుడు ఏమి చేస్తుందంటే ఫ్రెంచివారుగా వుండదలిచేవారినందరినీ విడదీసి, మిగతావారిని తన ప్రాంతం నుంచి పంపివేస్తుంది. వారికి ధన, జన సహాయం చేయటం నిలిపివేస్తుంది.

వివిధ జిల్లాలవారితో ప్రధానంగా జాతీయవాదులతో ఈ విషయాన్ని క్షుణ్ణంగా తర్జన భర్జన చేయాలని మా సంకల్పం. ఎలియస్ లో త్వరలోనే జరగనున్న సంప్రతింపులలో మేము చేయబోతున్నది ఇదే.

జనరల్ డిగాల్ తను ప్రసంగంలో, ఇటీవల అల్జీరియాలో తిరుగుబాటు లేవదీసిన మాజీ సేనాపతులను మూర్ఖులని విమర్శించారు. వారు మంచి దండిస్తామన్నారు. అల్జీరియాలో స్థిరపడ్డ యూరోపియన్లు పాతకాలపు పద్ధతులూ, అనవసర ఆందోళనను మానుకోవాలనీ, వాటివల్ల కలిగేది నేడు మాత్రమే నని కూడా ఆయన హెచ్చరించారు.

న్యూయార్కు, మే 8

జార్జి వాయిదా ధరలు ఈవేళ ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.35
ముగింపు ధర	33.41

తెలంగాణ మున్సిపల్ సంఘాల ఎన్నికల్లో కమ్యూనిస్టుల ఓటమి

గెలిచిన కాంగ్రెసువాదులకు ముఖ్యమంత్రి సంజీవయ్య విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8: ఈ మధ్య తెలంగాణా ప్రాంతమున పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులకు ఆటపట్టులైన భువనగిరి సూర్యాపేట, నల్లగొండ మున్నగు ప్రాంతాలలో ప్రజలు కమ్యూనిస్టు అభ్యర్థులను బాగా ఓడించారు. కాంగ్రెసువారు ఒక పక్షముగా పోటీచేయకపోయినా చాలా చోట్ల ఘనమైన విజయాన్ని చేకూర్చారు. ఈ విధముగా ఎన్నుకోబడిన కాంగ్రెసువారులు గురక్షితులుగావుండి నగరపాలనలో, ప్రజల సమస్యలు పరిష్కారములో అత్యంత శ్రద్ధాళువులై వుంటూ చేదలఎడ హెచ్చు శ్రద్ధ చూపిస్తారని ఆశిస్తాను" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న రాత్రి కంటోన్మెంటు బోర్డుకు ఎన్నికైన అయిదుగురు కాంగ్రెసు సభ్యులకు మందబారు గ్రామాభివృద్ధి సంఘమువారు చేసిన సన్మానము సందర్భమున మాట్లాడుతూ చెప్పారు. సభకు శ్రీ కె. ఎస్. నారాయణ అధ్యక్షతవహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగములో ఇలా చెప్పారు:

"నేను ఈ మధ్య పురపాలక సంఘాల ఎన్నికలకు ముందు మాట్లాడుతూ దేశానికి కాంగ్రెసుకోసిన సేవను, కమ్యూనిస్టులు చేసిన హానిని సూర్యాపేట ప్రజలకు చెప్పి వారిని కమ్యూనిస్టులను చిత్తు చిత్తుగా ఓడించండి అని విజ్ఞప్తిచేశాను. అనంతరము జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు నాయకులపేరు ప్రఖ్యాతులు గణించిన శ్రీ రావి నారాయణరెడ్డి ఎన్నికైన నియోజకవర్గములోను, ఇదివరకు కమ్యూనిస్టులు గెలిచిన సూర్యాపేట, నల్లగొండ మున్నగు స్థలాలలోను కమ్యూనిస్టులు ఓడిపోవడం గమనార్హం. కంటోన్మెంటు బోర్డు ఎన్నికల్లో పోటీ జరిగిన ఏడు స్థానాల్లో అయిదుగురు కాంగ్రెసువారులు ఎన్నిక కావడము అభినందించదగింది. జూన్ ఒకటవ తేదీన జరిగే ఉపాధ్యక్షుని ఎన్నికలో మీరు కలిసికట్టుగా వ్యవహరించి ప్రజలకు శ్రద్ధాభక్తులతో సేవ చేయ దీక్షబూనండి."

హైదరాబాద్ నగరం భారత దేశములోని ప్రఖ్యాతిగాంచిన నగరాల్లో ప్రధానమైనదిగా రూపొందుతూ వుంది. ఈ మధ్యనే సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలు కలిసి ఏక పురపాలకసంఘముగా చేసుకున్నాము. కొద్దికాలము గావుండి ఇదీ ఒక్కటిమాత్రం కష్టంగా వున్నది. ప్రతిసారి ఇలాగైతే విద్యార్థుల కష్టాలను ఎవరు సరిచూస్తారు? నిరుద్యోగసమస్యకు కూడా ఇదొక చిన్న కారణంగా తోడ్పడుతుందని నా అభిప్రాయం. విద్యార్థులకు విద్యాభివృద్ధిలో ప్రభుత్వం, విద్యాధికారులు తోడ్పడుతారని ఆశిస్తున్నాను.

ఎం. సిద్ధయ్యస్వామి (ఆదోని).

* * *

యలమంచిలిలో విద్యుచ్ఛక్తి

ఆర్యా, విశాఖజిల్లాలో యలమంచిలి గ్రామముయందు సాయంత్రకాలమందు అనగా 6 గంట- మొదలు రాత్రి 11గం. వరకు ఈ విద్యుత్ సరఫరా చాలా దారుణంగాయున్నది. ఈమైము మన్య రేడియోసౌండు ఎంత హెచ్చుచేసినను పాడకుండయున్నది. పంకాలు ఎంత స్పీడులోపెట్టినను నెమ్మదిగా తిరుగుచున్నది. లైట్లు క్రింద చదువుకొందామనిన లైట్లు కొంతతిక్కువ అగుటచే వాటిక్రింద చదువుట చాలా కష్టసాధ్యముగా యున్నది. ఈఊరిలోయున్న విద్యుత్ శాఖవారికి ఎన్నిపర్యాయములు తెలిపినను మాట్లాడక ఊరుకొనుచున్నారు. పైఅధికారులకు ఉత్తరములు వ్రాసినను అచ్చటనుంచి జవాబు వచ్చుటకు చాలా కష్టసాధ్యముగా యున్నది. కావున ఈ విషయములు పైఅధికారులు దర్శించి విద్యుత్ సరఫరా బాగుగావచ్చుటకు తోడ్పడవలసినదిగా కోరుచున్నాను.

యలమంచిలి: లెట్టి రామదాసు.

* * *

సులానాబాద్

ఆర్యా! కొన్ని సంవత్సరముల పూర్వము, నివాస వసతి లేని చేనేత పారిశ్రామికు లనేకమంది, తెనాలికి సమీపములో తెనాలి - అంగలకుదురు గోడ్డుప్రక్కనగల ప్రజలేములో ప్రజలు, ప్రభుత్వము సహాయముతో సుమారు 110 కుటీరములతో ఒక గ్రామముగ నిర్మరచుకొని, దానికి అప్పటి జిల్లా కలెక్టరుగారి పేరుతో సుల్తానాబాద్ అని పేరు పెటుకొని కొన్ని వందల మంది నివశించుచున్నందున, నిదానముగ ఆ గ్రామమును ప్రభుత్వమువారు గుర్తించుట, తిరుపతి పంచాయతీ ఏర్పడుటకుడ సంభవించినది. కాని చేనేత పారిశ్రామికులగుటచే పంచాయతీకి ఎక్కువ ఆదాయము రానందున, పంచాయతీవారు గ్రామమునకు తగు వసతులేర్పరచుటకు జరుగుచున్నంగను, అనేక కష్టములనభవించవలసి వచ్చుచున్నది. గౌ॥ ప్రభుత్వంవారు చేనేత పారిశ్రామికుల నిలయమైన ఈ సులానాబాద్ గ్రామపంచాయతీకి ధన సహాయమునర్చి, గ్రామములో కనీసము గోడ్లు, లైటు వసతి ఏర్పాటగునట్లు చేయవలసిందిగా ఆంధ్రప్రభుత్వంవారికి విజ్ఞప్తి చేయుచున్నాను.

ఆకురాతి చలపతిరావు (సుల్తానాబాదు)

విజయవాడలో విరివిగా పోలియోమందు వాడకం

ఈ నెల 20 వ తేదీకి రాష్ట్రంలో వివిధప్రాంతాలకు సప్లయి ఏర్పాట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 9: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ డైరెక్టరు డాక్టర్ నాయుడు నిన్న సాయంకాలంఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ రష్యా నుంచి వచ్చిన లక్ష పోలియో టీకాల మాత్రలలో 20 వేలు విజయవాడకు కేటాయించారని చెప్పారు.

వీరు పంపిణీకి విజయవాడలో 20 కేంద్రాలు నెలకొల్పారు. నిన్న 2500 మంది పిల్లలకు ఈ మాత్రలు వాడారు.

ఈ రోజున గుంటూరు, గన్నవరం, గుడివాడ, తదితర ప్రాంతాల్లో కొత్తగా ఈ మందు పంపిణీకి కేంద్రాలు నెలకొల్పుతారు. మరి రెండు రోజుల్లో పశ్చిమ గోదావరి, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో మరికొన్ని కేంద్రాలు కూడా ప్రారంభిస్తారు. ఇలా 20 వ తేదీకి ఈ మందు పంపిణీని పూర్తి చేస్తారు.

ఈ మందును ఒక సంవత్సరానికి మించిన వయస్సుగల పిల్లలు సులభంగా మింగవచ్చు. ప్రస్తుతం రెండు నెలల నుంచి అయిదేళ్ళలోపు పిల్లలకు ఈ మందును వినియోగిస్తున్నారు.

డాక్టర్ నాయుడు, డాక్టర్ దవే (బొంబాయి హాఫ్కిన్ ఇన్‌స్టిట్యూట్) ఈ ఏర్పాట్లను తనిఖీ చేశారు. పోలియో నివారణ సమస్యలపై పరిశీలనకువచ్చిన డాక్టర్ దవే విలేఖరులతో మాట్లాడుతూ పోలియో వ్యాధి రాకుండా చేయడానికి ఇది ఉత్తమ మార్గమని భావించారని, ఇప్పటి ఏర్పాట్లు పూర్తి అయిన తర్వాత దీని సంగతి పూర్తిగా పరిశీలించగలమన్నారు.

డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మొదటి దఫా కోటా ఫలితాలు మరింతగా పెంచడానికి ఆరువారాల పిమ్మట రెండవ "డోసు" అవసరం కాగలదని జూన్ 20 నాటికి మరొక లక్షడోసులు పొందడానికి ప్రయత్నాలు జరుగుతూ వున్నాయని చెప్పారు. ఒక్కొక్క కోటాకు 50 వేల రూపాయలు ఖర్చు కాగలవన్నారు

అధికారులు నెబుతున్న దానినిబట్టి 531 మందికి పోలియో వచ్చింది. అందులో 22 మంది మరణించారు. వ్యాధి తగ్గుముఖం పట్టింది.

వెనుకబడిన జాతుల సంక్షేమం
కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, మే 8: షెడ్యూల్ జాతులు, కులాలకొరకు తిదితర వెనుకబడిన జాతులకొరకు అమలు జరిపే సంక్షేమ కార్యక్రమాల అభివృద్ధి సమీక్షించేందుకు 'మదింపు సంఘాలను' నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర పాలిత ప్రాంతాల పాలకులను కేంద్రప్రభుత్వం ఆదేశించింది.

దేశ వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన అంచనాల సంఘం సిఫార్సులలో కేంద్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకుందని తెలిపారు.

అంచనాల సంఘం అధ్యక్షుడు శ్రీ హెచ్. సి. దాసప్ప తమ నివేదికను నేడు లోక్ సభకు సమర్పించారు.

ప్రతినిధి వివరణ

సమితి కార్యాలయం, మే 9: కేంద్ర కాంగోలీ అధికారులు, కటాంగా అధ్యక్షుడు మోంబేను అరెస్టు చేయటం న్యాయసమ్మతమా? కాదా? అన్న విషయాన్ని నిర్ణయించటానికి తనకు అర్హత ఉన్నట్లు ఐక్యరాజ్య సమితి భావించటంలేదని సమితి ప్రతినిధి ఒకరు సూచించారు.

అయితే సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్, కాంగోలీ అధ్యక్షుడు జోసెఫ్ కసవుబూకు ఒక సందేశం పంపుతూ మోంబేను న్యాయసమ్మతమైన ప్రాతిపదిక హామీలు యివ్వవలసిన అవశ్యకతను నొక్కి చెప్పినట్లు యీ ప్రతినిధి చెల్లడించారు.

కోక్విల్హాట్ విల్లీకి సరసింహన్ రాక

లియోపాల్డువిల్లీ, మే 8: సమితిరాజకీయ వ్యవహారాల సహాయ కార్యదర్శి శ్రీ సి. వి. నరసింహన్ నేడు కాంగో నాయకులు సమావేశమవుతున్న కోక్విల్హాట్ విల్లీకి బయలుదేరి వెళ్ళారు. కసవుబు, తిదితిర మంత్రులను కలుసుకుంటారు. కాంగోలో యదార్థ పరిస్థితుల గురించి సాక్ష్యం సేకరణకై శ్రీ నరసింహన్ సమితి తరఫున ఇక్కడవున్నారు.

గత నెల 28 న కాంగోలో సైన్యాలు, పౌరులు, కలసి ఫ్రాంక్విల్లేలో ఘనా సైన్యాలను చుట్టుముట్టారని, మరణించిన 30 మంది సైనికులను పంపివేశారని ఘనా అధికారులు నేడు ప్రకటించింది. ఘనా సైన్యాలు కాల్పులు చేయలేదని, ఇది కేవలం హత్యఅనీ వివరించింది. కాల్పులు చేసేందుకు స్వేడిష్ అధికారి ఉత్తర్వు లివ్వలేదని, బ్రిటిష్ సెకండ్ లెఫ్టినెంట్ తన ఆయుధాన్ని కూడా వదిలేసి, స్నేహపూర్వకంగా వ్యవహరించబోయాడని, వారినికూడా వధించివేశారని తెలిపింది.

న్యూంజూవద్ద కటాంగా సైన్యానికి చెందిన 7 గురు శ్వేతజాతి సైనికులను సమితి అధికారులు నిర్బంధంలోకి తీసుకున్నారు. వీరిని లియోపోల్డ్ విల్లీకి పంపుతారు. [illegible] విదేశీ సైనికులు 40 మంది దాకా అక్కడ వున్నట్లు తెలిపారు.

లేఖలు

రాజమండ్రిలో తంతి తపాలా వసతి

ఆర్యా, ఆంధ్రప్రదేశంలో రాజమండ్రికి వ్యాపారపరంగా ప్రముఖ, స్థానం ఉన్నది. ప్రజలకు రైళ్ళ తంతి పౌకర్యములు అవసరం ఎంతైనా వున్నది. కాని రాజమండ్రి స్టేషనులో మొదటి, రెండు తరగతులలో ప్రయాణంచేయు వారికి వేరే బుకింగు ఆఫీసు లేకపోవడం చాల చోద్యంగ ఉన్నది.

తంతి ఆఫీసులో కూడ అవసరమైన అలవ్యం జరుగుచున్నది. టెలిగ్రాము పిలుపులకు జవాబు యివ్వడం, టెలిఫోను ద్వారా టెలిగ్రాములు అందుకోవడము, కిటికీవద్ద అందచేసే టెలిగ్రాములు స్వీకరించడము వగైరా పనులు అన్నిటికీ ఒకే గుమస్తాను పెట్టారు. అకారణంగా ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు అలస్యం జరుగుచున్నది. రైల్వే తంతి ఉద్యోగస్తులు యీలాంటి పనులను వంటచే సవరించెదరని ఆశిస్తున్నాను.

—ఆదంట రావు (విజయనగరం)

* * *

హైదరాబాద్ - హౌరా ఎక్స్ప్రెస్

ఆర్యా, హైదరాబాద్ - హౌరా ఎక్స్ప్రెస్ రాత్రి 10 గంటలకు హైదరాబాదునుండి బయల్దేరడంవల్ల విశాఖపట్నంనుండి ఇచ్ఛాపురం - బరంపురం వరకు ప్రయాణించే ప్రయాణికులకు మధ్యాహ్నం బండీ అంటూ లేకుండా పోయింది. ఈ ఎక్స్ప్రెస్ బదులుగా జనకటి జనతాబండే పదుపాయంగా వుంది-విశాఖపట్నంనుండి బరంపురం వరకూ చీకట్లో బ

గురుదేవుని ఆశయాలకు విశ్వభారతి ప్రతిబింబం

స్నాతకోత్సవంలో ప్రధాని నెహ్రూ వివరణ: ఏడుగురు పెద్దలకు 'దేశికోత్తమ' బిరుదప్రదానం

శాంతినికేతన్, మే 9: ప్రధాని నెహ్రూ నేడిచ్చుట విశ్వభారతి విశ్వవిద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవసభలో ప్రసంగిస్తూ గురుదేవ్ రవీంద్రనాథ్ టాగూరును కేవలం ప్రశంసించడంతో ప్రజలుసంతృప్తి చెందక ఆయన ఆదర్శాలకు అనుగుణంగా జీవించడానికి ప్రయత్నించాలని కోరారు.

టాగూరు శతజయంతి ఉత్సవాల సందర్భంలో అమరకుంజవద్ద జరిగిన ఈ స్నాతకోత్సవసభలో (శ్రీ నెహ్రూ) ప్రసంగిస్తూ శాంతినికేతన్, విశ్వభారతి అభివృద్ధి చెందుతూ వున్నంతవరకు "మన ఆయన ఆదర్శాలను జ్ఞప్తియందుంచుకున్నట్లే కాగలదు. అన్నిరకాలుగాను ఆయనను మనం కీర్తించవలసివున్నా, కేవలం వాచా మాత్రమే వ్యవహారిస్తే, మనం ఆయన ఆదర్శాలను మన్నిస్తున్నట్లు కాబోరు."

భారతదేశం, ప్రపంచంలోని ప్రధాన నగరాలు ఈనాడు గురుజేవ్ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నవని, కొన్నిచోట్ల ఈ ఉత్సవాలు ఆడంబరంగా జరుగుతున్నవి కాని శాంతినికేతన్‌లోని ఉత్సవాలకు నిగూఢమైన ప్రాధాన్యం కలదన్నారు. గురుదేవుడు చాలాకాలం ఇక్కడ జీవించి, పెక్కు పునాదులు చేశారని, కాలం గడిచిన కొలది అవి ఫలిస్తూ వున్నాయన్నారు. కనకనే అందుకు సంబంధించిన ఉత్సవాలు ఉదాత్తమైన విధంగా జరగాలని, కేవలం ఆడంబరాలతో పూర్తికారాదని చెప్పారు.

ఇక్కడి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శాంతినికేతన్‌లో వుండే మహాద్భాగ్యం లభించినందున "గురుదేవుడు భారతదేశానికి మాత్రమేకాక, మొత్తం ప్రపంచానికి చేసిన ప్రబోధాలకు అనుగుణంగా జీవించవలసిన అవరించవలసిన మహాతర బాధ్యతమీద వుంది" అని కూడా (శ్రీ నెహ్రూ) చెప్పారు. విశ్వభారతి లక్ష్యాలకు అనుగుణంగా ఎంతవరకు తాము జీవించగలిగిందీ ఇక్కడి ప్రతి ఒక్కరూ నేడు ఆత్మపరిశీలన చేసుకోవలసివుందన్నారు.

కొన్ని సంవత్సరాల క్రిందట అవతరించిన విశ్వభారతి ఈ మధ్యనే చట్టబద్ధమైనసంస్థ రూపం పొందినదంటూ విశ్వభారతి కేవలం ఇతర విశ్వవిద్యాలయాలవంటిది కాదన్నారు. విశ్వభారతి ప్రయోజనం సిద్ధించాలంటే, అది గురుదేవుడు లక్ష్యించిన, ఆశించిన మార్గంలోనే అభివృద్ధి చెందాలన్నారు. భవిష్యత్తులో ఎలాంటి మార్పులు సంభవించినా, గురుదేవుడు దానికిచ్చిన ప్రత్యేకత, ప్రాధాన్యతమాత్రం యథాతథంగా వుండాలని చెప్పారు.

ఈ మామిడివనం భారతదేశంలో విద్యాబోధన ఆశ్రమాల దశలోవున్న ప్పటిస్థితిని గుర్తు చేస్తున్నదని, అప్పటి విద్యారంగంలోని నిరాడంబరత్వాన్ని ఇది సూచిస్తున్నదన్నారు. ఈనాడు భారతదేశంలో విద్యారంగం అభివృద్ధి చెందుతున్నదని, దానితోపాటు పెద్ద భవనాలు, హాలులువంటివి వచ్చాయని ఇవి అవసరమే కాని, విజ్ఞాన సముపార్జనలోని మూలదృష్టి సన్నగిల్లుతున్నదన్నారు. "మనం విద్యావంతులను చేయవలసినవారిని గురించి మనం ప్రధానంగా యోచించాలి" అన్నారు.

గురుదేవుడు భారతదేశంలో జన్మించిన విశిష్టమైన వ్యక్తుల తెగకు చెందినవారని, ఆయన పెక్కు రంగాలకు ప్రతినిధి అని, ఋషుల సంప్రదాయానికి చెందినవారన్నారు. అయినప్పటికీ ఆయన ఆధునికులలో ఆధునికుడై ఆధునిక భావాలను జీర్ణించుకొని, యోచనలలో కార్యాచరణలో వానివి ప్రస్ఫుటం చేసేవారన్నారు.

'దేశికోత్తమ' బిరుదప్రదానం

పండిట్ నెహ్రూ విశ్వభారతికి "ఆచార్యుడు" ఆయన అధ్యక్షతను నేటి ఉదయం మామిడి వనంలో ఈ స్నాతకోత్సవసభ జరిగింది. ఏడుగురు భారతప్రముఖులకు, ఒక ఇటాలియన్ ప్రాచ్యభాషా పండితునికి "దేశికోత్తమ" ఈ విశ్వ విద్యాలయం ఇవ్వగలిగిన ఉన్నతమైన బిరుదప్రదానం జరిగింది. ఈ బిరుదును స్వీకరించిన వారిలో ఉపరాష్ట్రపతి డాక్టర్. రాధాకృష్ణన్, ప్రొఫెసర్. సత్యేంద్రనాథ్ బోసు, డాక్టర్. డి. ఎం. బోసు, ప్రొఫెసరు బి. సి. మహాలనోబిస్, ప్రొఫెసర్. హుమయూన్ కబీర్ (కేంద్రమంత్రి) శ్రీ గోపేశ్వర టెనర్జీ. శ్రీ అల్లా ఉద్దీన్ ఖాన్, ప్రొఫెసర్ గప్పీ టాకీ వున్నారు. వీరిలో చివరివారిద్దరూ ఈ సభకు రాలేదు.

ఈ స్నాతకోత్సవం జయప్రదం కావాలని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రొఫెసర్. ఎల్. కె. ఎల్మిహర్స్టు సందేశాలుపంపారు. దేశంలోని పెక్కు ప్రాంతాలవారు ఈ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ దాస్ జోహార్లు

శాంతినికేతన్, మే 9: "శాంతి నికేతన్‌లో జరుగుతున్న శతజయంత్యుత్సవాలకు ప్రత్యేక ప్రాధాన్యముంది. గురుదేవుడుస్వయంగాఅధ్యక్షతవహించి నిర్వహించిన అనేక పవిత్ర సమావేశాల స్మృతులతో నిండివున్న చోట నేడు మనము సమావేశమవుతున్నాము" అని విశ్వభారతి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. దాసు చెప్పారు.

టాగూరు శతజయంతి సందర్భమున ప్రత్యేక స్నాతకోత్సవములో శ్రీ దాసు ఇంకా యిలా అన్నారు: "ఈ మామిడితోపులు, ప్రశాంత వాతావరణం, వుత్సవాల పవిత్రత మనస్సును ఉన్నత నైతిక స్థాయికి తీసుకొని వెడుతున్నాయి. ఈ ప్రశేషంలో వుండి ప్రత్యక్షముగా గురుదేవుని శుశ్రూష చేసినవారికి వారిని గూర్చి ఎక్కువగా తెలిసి వుంటుంది.

విధి నిర్వహణలోను, నిత్య కృత్యములో ఆలోచనలు, చర్యలలోను మనకు వారి ఆశీస్సులు లభించగలవని ఆశిస్తున్నాను.

గురుదేవుడు భార్యా బిడ్డలతో అనేక సంవత్సరాలు కాపురమున్న "జేహాలి" ఇంట్లో ఒక వర్సరీ పాఠశాలవుంటోంది. ఆ పాఠశాలకు ఇప్పుడు "మృణాలిని ఆనంద పాఠశాల" అని నామకరణం చేస్తున్నారు."

విశ్వవిద్యాలయంలో నీటి సరఫరా సక్రమంగా వుండగలంగులకు ఒకగొట్టపు బావిని ఉచితంగా ఇచ్చినందుకు శ్రీ దాసు కేంద్రప్రభుత్వమునకు, ముఖ్యముగా కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు కృతజ్ఞత తెలియచేశారు. దినదినాభివృద్ధి అవుతున్న విశ్వభారతిలో నీటిఇబ్బంది ఎక్కువగా వున్నందున విశ్వవిద్యాలయ విరాళ సంఘం వారుకూడా నీటిసరఫరా నిమిత్తము ఉదారముగా పెద్ద మొత్తము సహాయంగా ఇచ్చి వున్నారని కూడా శ్రీ దాసు చెప్పారు.

కెన్యాలో టాగూరు జయంతి

నైరోబి, మే 9: "జాతీయ సమైక్యత అవసరంవున్న ఆఫ్రికా టాగూరు సందేశాలనుండి గ్రహించవలసింది చాలా వుంది" అని కెన్యా గవర్నరు సర్ పాట్రిక్ రెనిసన్ అన్నారు.

నిన్న నైరోబీ పురమందిరంలో శతజయంత్యుత్సవ సభలో మాట్లాడుతూ జాతీయ నాయకులు రాజకీయ స్వాతంత్ర్యమంటే ముందు సంఘ సంస్కారమునకు ప్రాధాన్యము ఇవ్వాలని టాగూరు అభిప్రాయంగా వుండేదని" సర్ పాట్రిక్ రెనిసన్ చెప్పారు.

టాగూరు గతంలో తమకు ఎంతో మనశ్శాంతి చేకూర్చారని, అందువలన వారి ఋణము తీర్చుకొనుటకుగాను ఈ సభలో ప్రసంగించుటకు అంగీకరించినట్లుకూడా కెన్యా గవర్నరు తెలియజేశారు.

మాతృమూర్తికి కీర్తితెచ్చిన మహనీయుడు రవీంద్రుడు

న్యూఢిల్లీ, మే 9: "ప్రపంచ జ్ఞానపథంలో భారతదేశానికిరవీంద్రుడుసముచితస్థానముకల్పించారు. నిండైన విగ్రహం, ఉదాత్తమైన విచారణగల వ్యక్తి ఆయన" అని సభాపతి అనంతశయనం అయ్యంగార్ అన్నారు.

ఇవాళ పార్లమెంటులోని ఉభయ సభల సమష్టిసమావేశంలో కట్నాల బిల్లుపై చర్చ ప్రారంభమయ్యేముందు సభాపతి రవీంద్రనాథ్ టాగూర్ గూర్చి ప్రస్తావించారు.

శ్రీ అయ్యంగార్ ఇలా చెప్పారు: "నిన్న మనము సమావేశమైనందున శతజయోత్సవము సందర్భమున నేడైనా స్వర్గీయ టాగూరుకు జోహార్లుఅర్పించడం మనవిధి. రవీంద్రునిలో కవిత్వము, కళలు, వేదాంతము మూర్తీభవించి వున్నాయి. ఈ గుణాలు అనేకమంది కలిగివుండవచ్చును. కాని టాగూరులో ఇవి సమన్వయమై వున్నాయి. భారతీయకళలు, సంస్కృతి, వేదాంతములకు రవీంద్రుడు ప్రతీకమని చెప్పవచ్చును. ఉపనిషత్ సందేశమును ప్రపంచానికి అందజేసిన మహాపురుషుడు ఆయన. శాంతికనిలయమైన 'శాంతినికేతన్' టాగూర్ విశ్వప్రేమకు విశ్వశాంతికాంక్షకు చిహ్నముగా నిలిచివుంటుంది. ఆయన ఆత్మశక్తి మనకు మార్గదర్శకముగా ఉండుగాక."

ఈ సందర్భములో కేంద్రమందిరంలోని టాగూరు తైలవర్ణచిత్రపటమును పూలమాలతోను, దీపాలతోను అలంకరించారు.

వారణాసిలో

వారణాసిలో నేడు టాగూర్ శతజయంత్యుత్సవాలు అత్యంత వైభవంతోగా జరిగాయి. కేంద్ర హిందూ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ ఉత్సవాలు ప్రభాతభేరీతో ప్రారంభమయ్యాయి. వేలాది ప్రజలు పాల్గొన్నారు. సత్యజిత్ రాయ్ టాగూర్‌పై చిత్రీకరించిన డాక్యుమెంటరీచిత్రాన్ని ప్రజలకు చూపించారు.

శ్రీనగర్‌లో

టాగూరు శతవార్షిక జయంత్యుత్సవాల సందర్భంగా జరిగిన ఒకబ్రహ్మాండమైన ఉత్సవంలో విశ్వకవి రచించిన 'గీతాంజలి'కి డ్యూగ్రీ భాషాంతరీకరణను, 'ఖ్నార్ రాణీ' అనే నాటకపు కాశ్మీరీ భాషాంతరీకరణనూ ఆవిష్కరించారు. కాశ్మీర్ విద్యామంత్రి శ్రీ గులాం మహమ్మద్ సాదిక్ ఈసభలో ప్రసంగిస్తూ టాగూర్ విశ్వమానవప్రేమనూ, విశ్వశాంతినీ ప్రబోధించిన విశ్వకవి అని అన్నారు.

మద్రాసులో

మద్రాసులో చిల్డ్రెన్స్ థియేటరులో టాగూరు శతజయంత్యుత్సవసందర్భంగా ఏర్పాటుచేసిన సభకు మద్రాసు న్యాయమూర్తి సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ పి. వి. రాజమన్నారు అధ్యక్షత వహించారు. "ప్రపంచంలో కవితా ఉన్నతివరకూ టాగూర్ పేరు నిలిచి ఉంటుంది"అని ఆయన అన్నారు.

'టాగూర్ సందేశం భారతీయులకు మాత్రమేకాదు. ప్రపంచానికి ప్రేమ అవగాహనలు ప్రాతిపదికగా ఆయన సందేశం శాంతి సమైక్యతలను బోధిస్తున్నది' అని శ్రీ రాజమన్నార్ అన్నారు.

ఉత్సవ కార్యక్రమాల సందర్భంగా నగరంలోని బెంగాలీ సంఘం టాగూర్‌పై ఒక సదస్సును ఏర్పాటుచేసింది. ఈ సదస్సుకు కళాక్షేత్రానికి చెందిన శ్రీమతి రుక్మిణి అరుండేల్ అధ్యక్షత వహించారు. ప్రపంచానికి విశ్వప్రేమను ప్రబోధించిన అవతార పురుషుడు శ్రీ టాగూర్' అని ఆమె అభివర్ణించారు.

టాగూర్ అకాడమీలోనూ నగరంలోని అనేక సాంస్కృతిక సంస్థలలోనూ టాగూర్ శత వార్షిక జయంత్యుత్సవాలు జరిగాయి.

ఉదకమండలం 'మధుర' కోయంబత్తూరీలలో కూడా టాగూర్ జయంత్యుత్సవాలు జరిగాయి. ఉదకమండలం సభలో ప్రసంగిస్తూ శ్రీ సి. పి. రామస్వామి అయ్యరీ 'గురుదేవుడు విశ్వమానవ సమైక్యతా భావానికీ, సామరస్యానికీ, సమగ్రత్వానికీ ఉదాహరణ' అని అన్నారు.

మైసూరు తాత్కాలిక గవర్నరీ శ్రీ మంగళ్ దాస్ పక్వాసా బెంగుళూరులో టాగూర్ ఉత్సవాలను ప్రారంభించారు. ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి ప్రసంగిస్తూ టాగూర్ మహాతరమూర్తి సార్వకాలీనమైనదనీ అన్నారు. స్థానిక బెంగాలీ సంఘంవారు టౌన్ హాలులోనిశ్వేకవిరంచించిన చిత్రాంగదనాటకాన్ని ప్రదర్శించారు.

దక్షిణ కెనరా టాగూర్ శతవార్షిక జయంత్యుత్సవ సంఘంవారు బెంగుళూరులో టాగూర్ పేరిట ఒక రంగస్థలాన్ని నిర్మించగలమని ప్రకటించారు. ఇందుకుగాను 2 1/2 లక్ష రూపాయలను విరాళాల ద్వారా ప్రజలనుండి సేకరిస్తారు.

టాగూర్ ఉత్సవాల సందర్భంగా ట్రివేండ్రంలో ఏర్పాటుచేసిన ఒక సదస్సుకు కేరళ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ కె.సి. కె.రాజా అధ్యక్షత వహించారు. దేశీయ విద్యావిభాగంలో టాగూర్ ఆదర్శాలు కొన్నిటిని స్వీకరించాల్సిన బాధ్యతను ఆయన వివరించారు.

ఎర్నాకులంలో జరిగిన ఉత్సవకార్యక్రమాలలో టాగూర్ నృత్యనాటికల ప్రదర్శనలతోపాటుగా ఒక నాయర్ బాలికను ఒక మహమ్మదీయ యువకునికి ఇచ్చి వివాహం చేశారు. హిందూ ముస్లిం సమైక్యత విశ్వకవికి అత్యంత ప్రీతి పాత్రమైనది.

లండన్‌లో

'బ్రిటన్ భారతదేశాలు ఈనాడు ఇంతి స్నేహంగా ఉన్నాయంటే అందుకు కారణం-మనకు తెలిసిన దానికన్నా చాలావరకూ-రవీంద్రుడే అని బ్రిటన్ శాస్త్రవిజ్ఞానశాఖమంత్రి లార్డ్ హెయిల్‌షామ్ నేడు అన్నారు.

అల్బర్ట్ హాలులో జరిగిన జయంతి ఉత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ హెయిల్‌షామ్ భారతదేశాన్ని ఆంగ్లేయులు ప్రత్యక్షంగా పరిపాలిస్తున్న రోజులే దాదాపు టాగూర్ జీవితకాలమని అన్నారు. 'మహాత్ముని తిరువాత ఇతరులందరివలెనే ఆయన స్వాతంత్ర్యాన్ని వాంఛించారు. ప్రధముగా బెంగాలీలైన అపైన భారతీయులపైన ఆయన ప్రభావం ప్రసరించింది. 'టాగూర్' ఎప్పుడూ రాజకీయజ్ఞుడుకాడు. ఒక విధంగా రాజకీయాలంటే అయిష్టతను కనపరచారుకూడా. అయితే జాతీయ ధ్యేయాలను సాధించటంలో రాజకీయ విధానాల పాత్రను ఆయన గుర్తించారు' అని ఆయన అన్నారు.

చైనా మంత్రి జేజేలు

"రవీంద్రుడు తన ప్రజలను సేవించాడు. జాతీయ విమోచనోద్యమంలో పాటుబడ్డాడు. వలస వాదాన్ని సామ్రాజ్య తత్వాన్ని వ్యతిరేకించాడు. అందువల్ల చైనా ప్రజలకు భారతీయ కవిచంద్రుడు రవీంద్రునితో సమాన సంబంధాలు ఉన్నాయి' అని చైనా సాంస్కృతిక మంత్రి శ్రీ షెన్ ఎన్-పింగ్ నేడు పెకింగ్‌లో అన్నారు.

చైనాలో ఈ సంవత్సరంలో జరుగనున్న టాగూర్ శతవార్షిక జయంత్యుత్సవాలు భారత-చైనా ప్రజల స్నేహ సంబంధాలను వృద్ధి చేయగలవనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

శ్రీ షెన్ఎన్-పెంగ్ ప్రసిద్ధ నవలా రచయిత. నవలా రచయితగా ఆయన మావ్ పున్ అనే పేరుతో ప్రసిద్ధికెక్కారు.

రవీంద్ర జయంతి సందర్భంగా పెకింగ్‌లోని భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి ఇచ్చిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ షెన్ ఎన్-పెంగ్ పై విధంగా అన్నారు.

కార్యక్రమాంతాన రవీంద్రుని పై తీసిన డాక్యుమెంటరీ చలన చిత్రాన్ని ప్రదర్శించారు.

జీతాలు బట్వాడా చేసేప్పుడే మినహాయింపులతో పొదుపు

పథకాన్ని ప్రచారంలోకి తేవాలని కేంద్ర సలహామండలి సభ సిఫార్సు

న్యూఢిల్లీ, మే 9: జీతాలు బట్వాడాచేసే సమయంలో మినహాయింపుల ద్వారా పొదుపుచేసే పథకాన్ని ప్రచారంలోకి తీసుకొని రావటానికి ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు మార్గదర్శకం కావాలని జాతీయపొదుపు మొత్తాల కేంద్ర సలహామండలి, రాష్ట్రమండలుల అధ్యక్షుల సంయుక్తసమావేశంసిఫార్సు చేసింది. పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థల్లోను ఫ్యాక్టరీలలోను పనిచేస్తున్న ఉద్యోగుల సమ్మతితో జీతాలుయిచ్చేచోటనే యీ మినహాయింపులు జరగాలని యీ సమావేశ సూచించింది.

రెండురోజులుగా జరుగుతున్న యీ సమావేశం, ప్రతిరాష్ట్రంలోను పొదుపు ఉద్యమం సాధించిన అభివృద్ధిని సమీక్షించి, యీ పనుల్లోను అభివృద్ధిపరచటానికి, పొదుపుచేసేవారికి యింకా ఎక్కువ సదుపాయాలు కలుగచేయటానికి కొన్నిసూచనలు చేసింది.

జీతాలు బట్వాడాచేసే చోటనే మినహాయింపులు చేయాలన్న ఈ సమావేశం సిఫార్సును వీలయినంతవరకు అమలుజరపటానికి రక్షణ, రైల్వే, ఉక్కు, గనులు, ఇంధనాలు, వాణిజ్య పరిశ్రమలు, రవాణా, కమ్యూనికేషన్ల శాఖల్లోని ప్రభుత్వరంగంతాలూకు పరిశ్రమలను నిర్వహిస్తున్న వివిధ పాలక శాఖలవారు అంగీకరించారు.

బహుమతిబాండ్లు అమ్మకాన్ని వృద్ధిచేయటానికి దీనికి సంబంధించిన ప్రతిరాష్ట్రానికి, జిల్లాకు, బ్లాకు తదితర ప్రాంతాలకు లక్ష్యాలు-టార్గెట్లు-నిర్దేశించాలనికూడా సమావేశం సూచించింది.

ఇటా బైటా ఆడపెత్తనం

న్యూఢిల్లీ, మే 9: ఇళ్ళల్లో నేగాక పార్లమెంటులోగూడా ఆడవాళ్ళపెత్తనము ఎక్కువ అయిందని ఆచార్య కృపలానీ నేడు పార్లమెంటులో ఫిర్యాదుచేశారు.

కట్నాలబిల్లుపై స్త్రీసభ్యురాండ్ర పట్టుదల, ఉత్సాహం చూస్తూంటే ఈబిల్లును వ్యతిరేకించేవారిని ప్రతీపవాదులక్రింద జమకట్టేట్టు వున్నారని కూడా పార్లమెంటు సమష్టి సమావేశములో ఆచార్య కృపలానీ అన్నారు.

"భారతదేశములో ఉన్నంతగా ఆడపెత్తనము ప్రపంచములో మరెక్కడాలేదు. నాస్తికి ఇంగుకు భిన్నముగాలేదు. మాడమిడ (శ్రీమతి సుచేతాకృపలానీ) నాతో సంప్రతించకుండా ఉత్తర ప్రదేశ్‌లో మంత్రిగా వెళ్ళిపోయింది. ఆమెకు ఆమె పైనా నేగాక నా పైనా కూడా కొంత వరకు అధికారంవుంది. యీరోజుల్లో భార్య ఏస్థితిలో వున్నదీ తెలిపిన భర్తను అదృష్టవంతుడనే చెప్పాలి" అని ఆచార్య కృపలానీ అన్నారు.

ఏథెన్స్‌లో బ్రిటిష్ కోటీశ్వరుని మృతి

ఏథెన్స్, మే 8: గతశనివారంనాడు దక్షిణసముద్రతీరానికి కొట్టుకువచ్చిన బ్రిటిష్ కోటీశ్వరుడు హవార్డు శామ్యుయేల్ మృతశరీరం శవపరీక్షకుపంపారు. శిరోనాళాలు బద్దలయి సముద్రంలో మూడుదినములలోతువరకు మునిగి చనిపోయారని శవపరీక్షలద్వారా తెలుస్తోంది.

ఏథెన్సుకు దక్షిణంగా 12 మైళ్ళ దూరంలోవున్న గ్లయ్‌ఫాడా సముద్రతీరానికి ఈతకొట్టడానికి శామ్యుయేల్ (47) శనివారంప్రొద్దున వెళ్ళారు. అక్కడ అకస్మాత్తుగా చనిపోయారు.

కసవుబూకు హోమర్ పెట్లీ లేఖ

లియోపాల్డ్‌విల్లే, మే 8: గతమాసం ఫ్రాంక్విలేవుపద్దు ఘనవాసినికుల వర్గకు బాధ్యులైన వారిని శిక్షించవలసినదిగా కోరుతూ సమితి కార్యదర్శి శ్రీ హుయర్ పెట్లు అధ్యక్షుడు కసవుబూ లేఖ వ్రాసినట్లు సమితి ప్రతినిధి నేడు వెల్లడించారు.

కేంద్ర ఇంజనీరు, మరి ఇద్దరి హత్య

నాగజాతి ఘాతుకచర్య

కోహిమా, మే 9: నాగి తిరుగుబాటుదారుల్లు మే 7వ తేదీ ఉదయాన తుంగర్ జిల్లా ప్రాంతంలో ఒక అసిస్టెంటు ఇంజనీరుతో సహా మొత్తం ముగ్గురిని చంపివేసినట్లు అధికారవర్గాల ద్వారా ఇక్కడికి చేరిన వార్తను బట్టి తెలుస్తున్నది. ఈ ఇంజనీరు కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖకు చెందినవాడు. రెండవవారు ఇక్కడి మోటారు సామానుల వ్యాపారి. మూడవ వ్యక్తి కారు డ్రయివరు.

డకోటా విమాన ప్రమాదం వివరాలు

హైదరాబాద్, మే 8: జోర్హాట్ నుండి హైదరాబాద్ వస్తూ బేగంపేటకు నాలుగుమైళ్లలో సంభవించిన డకోటా విమాన ప్రమాదంలో పైలట్ ఆఫీసరు బి. పి. జేవ్వేర్, పైలట్ ఆఫీసరు శ్రీ పి. కె. బి స్వామి, విమాన విద్యార్థి ఎ. వి. మాత్యూస్, సార్జెంటు పి.జి. థామస్ మరణించారు. ప్రమాదము ఎందువల్ల జరిగిందీ ఇంకా తెలియలేదు.

గ్రామ ప్రణాళికల్లో రస్తాల అభివృద్ధి

బ్లాకు రు 6135 చొప్పున కేటాయించాలని ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9: "గ్రామ పథకాల్లో రాస్తాలు" పద్దుక్రింద 1961-62 బడ్జెటులో కేటాయించిన రు 27 లక్షల 30 వేలను బ్లాకులవారీగా పంపిణీ చేయాలని ప్రభుత్వమునిశ్చయించినట్లు ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి చెప్పారు.

బ్లాకుకు రు 6135 ల చొప్పున ఈ సొమ్మును పంచాయితీ సమితుల అధ్యక్షులు చేయవలసిందిగా జిల్లాపరిషత్‌లను ఆదేశాలు పంపినట్లు కూడా ప్రణాళికమంత్రి తెలియజేశారు.

ఈ విరాళ మొత్తములో హరిజనులకు లాభించే పనులకు 15% గిరిజనులకు లాభించే పనులక్రింద 3% నిచ్చించాలని కూడా ఉత్తర్వు చేశారని చెప్పారు.

శ్రీ రంగారెడ్డి ఇంకా ఇల్లా తెలియజేశారు: "పరిషత్ గాని, సమితిగాని మంజూరు చేయదలచిన రోడ్డు పనిగాని 20 వేల ఖర్చుకు మించినప్పుడు ముందుగా ప్రభుత్వమునుండి అనుమతి పొందవలసివుంది. నిర్మాణము వ్యయంలో 15%కు మించి విరాళము మంజూరు చేయకూడదు. మొత్తము ఖర్చులో ప్రజల విరాళము 16 2/3కు తగ్గకూడదు. ఈ పనుల నిర్వహణకు పంచాయతీలకు ప్రాధాన్యము ఇవ్వాలి.

1961 ఏప్రిల్ 1 నుండి జిల్లాపరిషత్ సొసైటీసంఘాలకు 15 వేల రూపాయల విలువగల నిర్మాణాలను, జిల్లాపరిషత్‌లకు రు 20 వేల విలువగల నిర్మాణాలను మంజూరుచేసే అధికారము ఇవ్వబడింది. పరిస్థితిని పరిశీలించినమీదట బ్లాకులలో రోడ్లనిర్మాణం అవసరముగా కనబడినందున ప్రభుత్వము ఇందుకు సంబంధించిన మొత్తమును బ్లాకువారీగా కేటాయించాలని నిశ్చయించింది.

గ్రామరస్తాలక్రింద నిధిని జిల్లాలవారీగా ఈవిధముగా కేటాయించారు: శ్రీకాకుళము రు 2,08,580 లు; విశాఖపట్నం రు 1,90,180 లు; తూర్పుగోదావరి రు 1,77,910 లు; పశ్చిమగోదావరి రు 1,58,370 లు; కృష్ణా రు 1,47,240 లు; గుంటూరు 214720; నెల్లూరు రు 1,71,780 లు; చిత్తూరు 1,58,370 లు; కడప 1,10,480 లు; అనంతపురం రు 1,41,100; కర్నూలు రు 1,58,370 లు; హైదరాబాదు రు 55,210 లు; మెదకు 98,160 లు; నల్గొండ రు 1,16,560 లు; ఖమ్మం రు 92,020 లు; మహబూబ్‌నగర్ రు 1,41,100లు; అదిలాబాద్ 29,020; కరీంనగర్ రు 1,28,880 లు; వరంగల్ రు 1,10,480 లు; నిజామాబాద్ రు 73,620 లు.

గ్రామోద్యోగులకుగుమాస్తాల జీతాలు ఇస్తే 7 కోట్లు ఖర్చు

భూమిశిస్తు రాబడి అంతా అందుకే సరిపోతుందని ప్రభుత్వప్రతినిధి ప్రకటన

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాద్, మే 9: గ్రామోద్యోగుల కోర్కెలను మన్నించి వారికి లోయరు డివిజన్ గుమాస్తాలకు ఇచ్చే జీతాలు ఇస్తే ప్రభుత్వానికి రు 7 కోట్లు ఖర్చు అవుతుందని నేడు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

"భూమిశిస్తువారా మొత్తము ఆదాయం రాష్ట్రానికి రు 12 కోట్లు వుంది. ఇందులో నీటి తీరువాక్రింద వసూలు చేస్తే రు 4 కోట్లు కూడా చేరివుంది. అందువలన నికరముగా భూమిశిస్తు ద్వారా వచ్చేది 8 కోట్లు మాత్రమే.

రాష్ట్రంలోని గ్రామోద్యోగులందరికీ లోయర్ డివిజన్ గుమాస్తాలకు సమానముగా జీతాలు ఇవ్వటానికి రు 7 కోట్లు ఖర్చు అవుతుంది. అంటే భూమిశిస్తు క్రింద వసూలు అయ్యే మొత్తము అంతా గ్రామోద్యోగుల జీతాల క్రింద ఖర్చు అవుతుంది" అని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

ఉపముఖ్యమంత్రి సంకల్పించిన సంప్రదింపులు సఫలమై ప్రస్తుతము జరుగుతున్న ఆందోళన శీఘ్రంగా అంతముకాగలదని ఆశిస్తున్నట్లు కూడా ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

కట్నం అడిగినా ఇచ్చినా శిక్ష

[1 వ పేజీ తరువాయి]

ఇచ్చారు. అయితే 'ఇది చాల ప్రమాదకరమైన విషయమే కావచ్చు' అని హెచ్చరిస్తూ 'అయినా ఉల్లంఘించబడే చట్టంకన్నా, ఈ సత్యాగ్రహంవల్ల సుందరమైన సత్ఫలితం లభించగలదు' అనే ఆశాభావాన్ని వెల్లడించారు.

ఈ చట్టాన్ని అమలుపరచేటంలో చట్టాన్ని వీలైనంత ప్రమాద రహితంగా రూపొందించాలని బహుమతులను కానుకలను కట్నాలుగా పరిగణించరాదనీ ఆయన అన్నారు. కేవలం ఉద్దేశ్యాన్ని శిక్షించటం న్యాయశాస్త్ర విరుద్ధమనీ, అందువలన కట్నం కోరాలనే అభిప్రాయం కలిగి ఉన్నాడని కాని, లేక కట్నం అడిగినంతమాత్రానకానీ ఒక వ్యక్తిని శిక్షించ్చటం న్యాయం కాదనీ కృపలానీ అన్నారు.

శ్రీ కృపలానీ ఆరోపణకు సమాధానమిస్తూ న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ ఈ చట్టం పనికిరాని వ్రాతలాపడి ఉండజాలదనీ, మానవ ప్రవర్తనకు ఒక స్థాయిని ఆదర్శాన్ని ఏర్పాటు చేయగలదనీ అన్నారు. గుప్తమైన వరకట్నాల విషయంలో ఈ చట్టం సామాజిక ఆలోచనా సరళిలో మార్పు తీసుకొనివచ్చి సరియైన మార్గాన్ని చూపించగలదని ఆయన అన్నారు. ఈ చట్టం ఆమోదితం కావటంతోనే కట్నాల విధానానికిగల సనాతన ప్రాధాన్యత నశించగలదని ఆయన అన్నారు.

శ్రీ ఎన్. ఆర్. ఎం. స్వామి (కాం. మద్రాస్) ప్రసంగిస్తూ కట్నానికిగల వివరాలను చట్టం నుండి తొలగించరాదని అన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలలో పెళ్ళి కుమారునికి ఒక ఆవు నివ్వటం ఆచారమనీ ఈ సవరణ లేని పక్షంలో ఈ గోవు నివ్వటంకూడ కట్నమే జౌతుందనీ అన్నారు. శారదా చట్టంలోవలెనే ఈ చట్టంలో కూడ కోర్టు వారిచే నిర్దోషులుగా పరిగణింపబడినవారికి పరిహారం ఇచ్చే ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. న్యాయశాఖ మంత్రి చాల జాగ్రత్తగా ఉన్నారనీ నుంగుగానే బిల్ జారీ చేసివుంటే సంయుక్త సమావేశం జరుపవలసిన అవసరం ఉండేది కాదనీ అందువల్ల ఒక లక్ష రూపాయల అదనపు వ్యయం లేదనీ ఆయన అన్నారు. 'ఇదొంటి పరిస్థితి మళ్ళీ సంభవించదని ఆశిస్తున్నాను' అని శ్రీ స్వామి అన్నారు.

అంతట సభాపతి శ్రీ స్వామి అభిప్రాయాలు తమకు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని అన్నారు.

'రాజ్యాంగంలో అవకాశం ఉన్నప్పుడు సంయుక్త సమావేశాన్ని పిలువటంలో తప్పేమిటని సభాపతి ప్రశ్నించారు.

శ్రీ భూదేవ్ నుప్తా (క. పశ్చిమ బెంగాల్) కట్నాలు కోరటాన్ని శిక్షార్హముచేసే క్లాజును సమర్థించారు. ఐతే క్లాజుకు సంబంధించిన నిబంధనను మాత్రం ఆయన వ్యతిరేకించారు. యీ నిబంధనవల్ల తీసుకున్న చర్య అప్రయోజనకర మౌతుందనీ అందువల్ల తొలగించాలనీ ఆయన అన్నారు. శ్రీ గుప్తా వరకట్న నిర్వచనానికిచ్చిన వివరణను కూడా వ్యతిరేకించారు. ఈ వివరణ తప్పకుపోవటానికొక ఆహ్వానం అని ఆయన అన్నారు. ధనాన్ని నగలమూ బహుమతులుగా ఇవ్వటమన్నదే కట్నంగా ఇవ్వటానికి ఇంకేమి మిగిలింది అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ ఎన్.



మెక్సికోనుంచివచ్చిన నౌకా కర్ణ ప్రతినిధి వర్గం ఉపరాష్ట్రపతిని కలుసుకొన్నది.



పండితుల వేతనాలు, బోధనా నిబంధనలు

కృష్ణాజిలా ఉపాధ్యాయ పండిత పరిషత్తు తీర్మానాలు

బందరు, మే 6: కృష్ణాజిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు మహాసభ శాసన సభ్యులు డాక్టరు రాళ్ళపల్లి అచ్యుతరామయ్య అధ్యక్షతన కాంగ్రెసు భవనంలో జరిగింది. ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ జంధ్యాల శ్రీహరి శాస్త్రి స్వాగతం తెలిపారు. శ్రీయుతులు శేషరాజు నృసింహ అప్పారావు, చిట్టూరి శుకృష్ణరావుగార్లు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ అడుసుమిల్లి రామచంద్రరావుగారు నివేదిక సమర్పించారు.

రెండవ గ్రేడ్ తెలుగు పండితులకు పేకమిటీ వారు నిర్ణయించిన వేతనాలు అసంతృప్తిని కల్గించు తున్నందున 75-5-150 గా మార్పు చేయాలని, ఈ రెండవ గ్రేడ్ వారికి స్కూల్ ఫైనలు నిమిత్తం లేకుండా పండితుల ట్రయినింగ్ పొందేటందుకు అనుమతించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

"టెస్టు పరీక్షితో నిమిత్తంలేకుండా మొదటితరగతి పండితులకు, ఉన్నతి పాఠశాలల్లో పనిచేసేందుకు అవసరమయ్యే ట్రయింగ్ పొందేందుకు, అందుకు నిర్ణయించిన వేతనం పొందే లాగున అవకాశం కల్పించాలని" "వారములో శాలుమార్లు మాత్రమే హిందీభాష బోధించటం ఏర్పాటు చేయించమని" "బి. ఓడి. ల ఉన్నతి తరగతులు వారికివలె, మూడవ సంవత్సరం పండితులకు కూడా పెంచుటను పద్ధతిని ఏర్పాటు చేయాలని" "ప్రౌఢవిద్యోపాధ్యాయులకు వలె ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులందరకు" "ట్రెబుల్ బెనిఫిట్ స్కీము వర్తింప చేయించవలసినదిగాను" "ట్రయినింగ్ అయిన మొదటి గ్రేడ్ సంస్కృత పండితులకు పీరియడులలో అవసరం లేకుండా 90-20 పద్ధతి వేతనాలు నిరయించాలని" ప్రస్తుతం 60-4-120 పద్ధతిలోనున్న పండితులకు 75-1-150 గాను, 90-2-00 పద్ధతిని జీతాలు 1958 నవంబరునుంచి అమలు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కొలతల పరికరాల ఫ్యాక్టరీ

నిర్మాణానికి రష్యా ప్రతినిధుల పరిశీలన

కోటా, మే 6: కొలతల పరికరాల ఫ్యాక్టరీ స్థాపనకు అనువైన జాగా ఎంచడానికి నలుగురు సభ్యుల రష్యా ప్రభుత్వ ప్రతినిధివర్గం మరి కొంతమంది నిపుణులతో కోటా శివార్లలోని వివిధ స్థలాలను సందర్శించారు.

కోటాలో లేక పుదయపూర్ లో, త్రైతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో, రష్యా ప్రభుత్వ సహాయంతో ఒక కొలతల పరికరాల ఫ్యాక్టరీ నిర్మించటానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఇది భారతదేశంలోని మొదటి కొలతల పరికరాల ఫ్యాక్టరీ. దీని నిర్మాణానికి రు 18 కోట్లు ఖర్చవుతుంది. రెండేళ్ళ కాలంలో నిర్మాణం ముగుస్తుంది.

రష్యా ప్రతినిధివర్గం త్వరలో పుదయపూర్ సందర్శించి, రష్యాకు తిరిగి వెళ్ళేముందు తన నివేదికను భారత ప్రభుత్వానికి సమర్పించ నున్నది. అనువైన ఈ ఫ్యాక్టరీని కోటాలో స్థాపించే అవకాశాలు అధికం వున్నాయని ప్రతినిధివర్గం నాయకుడు పత్రికా విలేఖరులకు వెల్లడిచేశారు.

కమ్యూనిస్టుపార్టీ విధానం

పార్టీకి చేటని శ్రీ శంకరన్ హెచ్చరిక

కొచ్చిన్, మే 6: భారత కమ్యూనిస్టుపక్షం తన ప్రస్తుత ద్వైవిధ విధేయతా విధానాన్ని యథాప్రకారం కొనసాగిస్తే, అది అపక్షం యొక్క అంతాన్ని చూస్తుందని, కేరళ మాజీ ప్రధానన్యాయమూర్తి, శ్రీ కె. శంకరన్ నేడిక్కడ స్పష్టంచేశారు. చైనావారు భారతి సరిహద్దులను దురాక్రమణ చేసినప్పుడు కమ్యూనిస్టుల వైఖరి స్పష్టంగా వెల్లడయింది. ఈవిధంగా రెండుదేశాల పట్ల విధేయత ప్రదర్శించడం, కమ్యూనిస్టు పక్షానికి చేటని, ఆ పద్ధతి విరమించుకోకపోతే త్వరలోనే పార్టీ పై అంతిమ విధింపబడటం ఖాయమని వారు హెచ్చరించారు.

శ్రీ శంకరన్, నేడిక్కడ జరిగిన వెనుకబడిన జాతుల సమావేశానికి అధ్యక్షతవహించారు. ఈ సమావేశం రెండు రోజులు జరిగింది. నేటితో ముగిసింది ఈ వెనుకబడిన జాతుల సమావేశం కమ్యూనిస్టుపక్షం, సహకారంతో, సూర్యదర్శకత్వంతో ఏర్పాటు చేయబడిందన్న వార్తను ఖండిస్తూ శ్రీ శంకరన్ పైవిధంగా వెల్లడిచేశారు.

చేనేతకు ఆర్థికసహాయం

న్యూఢిల్లీ, మే 7:— కృతీయపంచవర్షప్రణాళికాకాలంలో, చేనేత పరిశ్రమలోని సహకార సంఘాలకు ఆర్థిక, తదితర సహాయాలందజేసి ప్రోత్సహించే పద్ధతిని కొనసాగించటానికి భారతప్రభుత్వం నిశ్చయించింది.

వ్యక్తిబాగుతో సంఘాభివృద్ధి

విజయవాడ సభలో శంకరాచార్యుల వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 4: సమాజం బాగుపడాలనికోరేవారు ముందుగా వ్యక్తుల విషయమై శ్రద్ధవహించాలనీ, వ్యక్తి బాగుపడినప్పుడే సంఘం అభ్యుదయం చెందుతుందనీ నిన్న సాయంకాలం రామమోహన గ్రంథాలయం వారు ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ శృంగేరి పీఠాధిపతి, జగద్గురు శంకరాచార్య తెలిపారు.

"తాను సచ్ఛీలుడుగా ఉండాలని పూర్వం ప్రతివ్యక్తి ప్రయత్నించేవాడు. తనకు విధింపబడిన కర్మను పూనం చేసేవాడు. అందువల్ల నే గ్రామం, దేశం సిరిసంపదలతో తులతూగుతూ పరిపుష్టంగా ఉండేది" అన్నారాయన.

గ్రంథాలయ పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ తుమ్మలపల్లి జగన్నాథం స్వామి వారికి స్వాగతం చెపుతూ గ్రంథాలయం తరపున పూర్ణకుంభం సమర్పించారు.

శ్రీ స్వామి ఇంకా ఇలా చెప్పారు: ప్రతి జీవి సుఖాన్ని కాంక్షిస్తే అఖిలజీవి సుఖం యొక్క స్వరూపం పలువిధాలుగా ఉంటుంది. తనకు సంతానం కలగాలనే కాకుండా, తానుమనుమలను, మునిమనుమలను ఎత్తాలని ప్రతివారూ కోరుతూంటారు. దీనికి భంగం కలిగితే దుఃఖహేతువు ఔతోంది. అయితే దుఃఖరహితమైన సౌఖ్యం ప్రాప్యమే కాని ఇది తనలోనే ఉన్నదని అతడు గ్రహించలేక పోతున్నాడు. ఈ ఆత్మజ్ఞానం కలిగించేందుకే అనేకగ్రంథాలు పుట్టాయి. ఎవరికివారు విధ్యుక్తకర్మలు చేస్తే దాని వల్ల చిత్తశుద్ధి, తద్వారా ఆత్మజ్ఞానం కలుగుతాయి, ఆచరణముఖ్యం. సమాజం బాగుపడేందుకు ప్రతివారూ స్వయం ధర్మాన్ని నిర్వర్తించాలి. బ్రహ్మయజ్ఞం, పితృయజ్ఞం మొదలైన పంచ మహాయజ్ఞాలను అందరూ చేయాలి."

భారతదేశంలో తప్ప మరి దేశంలోనూ అతిథి, అభ్యాగతి గౌరవం లేదంటూ, ఆ నాడు సేవకులను, పశుసంపదనుకూడా తృప్తిపరచేవారనీ, తన సంపదను సద్వినియోగం చేయాలని పూర్వులు చెప్పారనీ అన్నారు.

యజ్ఞం ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, పూర్వీకుల అంశే తనకు అదర్శమై జీవితాన్ని తరింపజేస్తుందన్న భావంతోను, భావశుద్ధితోను కర్మ ఆచరించినవాడు ఉద్దేశించిన ప్రయోజనం సిద్ధించగలదనీ, పితృదేవతలను, ఋషుల సుస్మరించడం వారి ఔన్నత్యాన్ని పొందేందుకే అనీ అన్నారు.

"జన్మరాహిత్యం కావాలని అంతా ఆశిస్తారు. కాని అది అంత సులభంగా చేతిలోపడే వస్తువుకాదు. ఈ ఆశ సఫలం అయ్యేందుకుఅంతఃకరణములోని మాలిన్యాన్ని తొలగించేందు కు తీవ్రమైన ప్రయత్నంచేయాలి. అందుకు కర్మలను పూర్వులు విధించారు. ఉత్తముడు ఆచరించిన విధానాన్నే మిగతా వారు అవలంబిస్తారు. అందుచేత ఉత్తములు తమ స్థితినుండి జారిపోకూడదు. అని కూడా ఆయన అన్నారు.

శారదాదేవి చిత్రపటాన్ని స్వామి వారు ఆవిష్కరించారు. శ్రీచుండూరు వెంకటరెడ్డి అభినందనలు తెలుపుతూ శ్రీ శంకరాచార్యులు భారతీయ ధర్మాన్ని మానవ ధర్మాన్ని నిల్పేందుకు అవతరించారనీ, ఇదివరలో శృంగేరీ పీఠం తెలుగువారుచు ఇంతగా సంచారం చేయలేదనీ, స్వామివారు వైశ్యుల పట్ల కూడ కరుణించి వారిసందేహాలు నివృత్తి చేశారనీ అన్నారు.

ఆరోగ్య విద్యాకేంద్రం

న్యూఢిల్లీ, మే 8: కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేటి సాయంత్రం ఆరోగ్య విద్యాకేంద్ర బ్యూరో మరి తన భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రవార్తలు

సాంకేతిక విద్యలో డిప్లొమా ప్రాథమిక పరీక్షల ఆపివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 8: రాష్ట్ర సాంకేతిక విద్యాశిక్షణ బోర్డువారిచే జరుపబడే సివిల్, ఆటోమోబైల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల ప్రాథమిక పరీక్షలు నవంబరు, డిసెంబరు, 1961 నుంచి కొనసాగింపబడవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తరువు జారీచేసింది.

కడపజిల్లా గ్రామ సేవాసమితి

కడప, మే 1: కడపజిల్లా గ్రామ సేవాసమితికి అధ్యక్షులుగా శ్రీ పి. నాగమునిరెడ్డి శ్రీయుతులు వి. రామసుబ్బారెడ్డి, జి. హనుమంతరెడ్డి, ఏ. రామకృష్ణారెడ్డి, నంద్యాల వెంకటసుబ్బారెడ్డి, ఏ. జయశింహారి, ఒంగోలు కొండయ్య, యలవలి వీరయ్య, బూరెల బాలయ్య సభ్యులుగా ఎన్నికైనారు. కడపలో అనాథ శరణాలయం నెలకొల్పడానికి ఒక ఆర్గనైజేషన్ కమిషన్ కూడా ఎన్నుకొన్నారు.

నూజివీడు తాలూకా కాంగ్రెసు

నూజివీడు, మే 4: నూజివీడు తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో జరిగింది. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు సానిక శాసన సభ్యులు శ్రీ యం. ఆర్. అప్పారావు సభకు వచ్చారు. తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆలపాటి లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులుగా శ్రీ అక్కినేని అచ్యుతరామయ్య, శ్రీ కోనేరు వీరభద్రరావుగార్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అగస్త్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

ప్రొద్దుటూరు, మే 2: పది రోజులుగా బ్రహ్మాండంగా జరుగుచున్న శ్రీ అగస్త్యేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవం 8వ తారీఖున అలంకరింపబడిన రథంలో స్వామిని పురవీధులలో ఊరేగింపు చేయడంతో ముగిసింది. రథోత్సవంనాడు వీధులకు అన్నదానం చేశారు. ఉత్సవము జరుగుటకు దేవదాయ ధర్మదాయ ఇన్స్పెక్టరు శ్రీ హెచ్. కొండారెడ్డిగారు తగు సౌకర్యాలు కలుగచేశారు. (స్వ.వి.)

అనకాపల్లి శారదా సంగీత పరిషత్తు వారికోత్సవాలు

అనకాపల్లి, మే 6: స్థానిక శారదా గ్రంథాలయశాఖకు చెందిన శారదా సంగీత పరిషత్తు తృతీయ వార్షికోత్సవం లింగమూర్తి హాలులో జరిగింది. శ్రీయుతులు వింజమూరి వరదరాజయ్యంగారి (గాత్రం, కోరి నాగభూషణం (వీణెలు) కోలంక వెంకట్రాజు (మృదంగం) గార్ల కచ్చేరి జరిగింది. గానసభ అనంతరం గాయకులకు రజత బహుమతులు సమర్పించారు. కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

వివాహం

విజయవాడ, మే 7: శాసనసభ్యుడు పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళచిట్టి, తమ రెండవకుమార్తె చి. సౌ. వసలక్ష్మి శ్రీ గుజ్జరి అప్పలస్వామి బాలవకుమారుడు శ్రీ చిన్నారావుకు యిచ్చి నిన్న రాత్రి కొత్తపేటలో తిరుమంట వివాహం జరిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు, శాసనసభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం పేట బాపయ్య, కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య, పురపాలకసంఘ ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగ్, ఇంజనీరు శ్రీ కె. వెంకటేశ్వరరావు, పురపాలక మాజీ అధ్యక్షులు శ్రీ జంధ్యాల దక్షిణామూర్తి, శ్రీ కాకరపర్తి భావన్నారాయణ, రోటరీక్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ చింతా సర్వారావు, పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య, శ్రీయుతులు పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, మూజేటి రామమోహనరావు, పద్మవ బాపయ్య మున్నగు ప్రముఖులు, అధికారులు, వివిధ మండల కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ఇతర మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మల్లిపూడి పట్టాభిరాజు ప్రభృతులు శుభాకాంక్షలు అందజేశారు.

నేటిఉదయం శ్రీ చిట్టిబిమ సోదరుని కుమారుడు శ్రీ స్నేహదేవ్ కు చి. సౌ. రమాదేవితో వివాహం చేశారు.

యద్దనపూడి వంతెన

విజయవాడ, మే 7: కృష్ణాజిల్లా దిసిలాలూకా యద్దనపూడి గ్రామంలో భీమనది కాలువపై నిర్మించబడిన 'వెంకటేశ్వర' వంతెనకు, జిల్లాపరిషత్తు జూనియర్ కేసిక్ పాఠశాల భవనానికి కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాదు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. శాసన సభ్యుడు శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావు, కొచిమాడి సాన్ బ్లాక్ సభ్యుడు శ్రీ మండవ వెంకటేశ్వరరావు మాట్లాడారు. పంచాయతీబోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ యద్దనపూడి సీతాపతిరావు వందన సమర్పణ చేశారు. పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ యద్దనపూడి వెంకటేశ్వరరావు బీదలకు అన్నదానం చేశారు.

విజయవాడ ఉపాధ్యాయులు

విజయవాడ, మే 5: ఈ పట్టణ పురపాలక సంఘంలో 80 ఏళ్ళు ఉద్యోగం చేసి, సత్యనారాయణపురంలోని హైస్కూలు ప్రధానోపాధ్యాయుడుగా శ్రీ మందా వెంకటనారాయణమూర్తి మొన్న రిటైర్ అయ్యారు. 35 ఏళ్ళ పాటు ఉద్యోగం చేసిన ఉపాధ్యాయుడు శ్రీ కొనుకొల్లు రాజశేఖరం కూడ అదే రోజున రిటైరయ్యారు. వీరికి గాంధీజీ పురపాలక ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సభను పురపాలకఅధ్యాపకులు ఏర్పాటు చేశారు. శ్రీ టి. రంగనాథం అధ్యక్షత వహించారు. పదవీ విరమణ చేస్తున్నవారిని నూతన వస్త్రములతో సత్కరించారు. శ్రీయుతులు మోదర్ సూర్యనారాయణ, ఖైరుల్లా సాహెబ్, శేషశర్మ మొదలగువారు మాట్లాడారు. (స్వ.వి)

నూతనమైన...
పామోలివ్
లవెండర్ టాల్క్

లవెండర్ సుగంధము. లావణ్యమునకు...
సౌందర్యవిధులకి పేరొందిన ఆ పరిమళము ఇప్పుడు మీరు స్నిగ్ధమైన పామోలివ్ టాల్క్‌లో మిళితమైవున్నది. అతి సున్నితమైన ఈ టాల్క్ పౌడరు మీ దేహమంతటనూ విస్తరించి, రోజంతయూ మిమ్మల్ని ఉల్లాసముగనూ, పరిమళపూరితముగనూ ఉంచును.



కొత్త
ప్లేటో 66
plato66
పాత ధరలో లభిస్తోంది



ఏకైక పంపిణీదారులు:
బెస్ట్ పాంటెన్ పెన్ డిపో పి. బి. నం. 2421 బొంబాయి-2

సామర్లకోటలో ఆస్తిపన్ను హెచ్చింపు

పన్ను చెల్లింపుదార్లసంఘం దావా

సామర్లకోట, మే 5: సామర్లకోట పన్ను చెల్లింపుదార సంఘంవారు, పురపాలక సంఘం పెంచిన పన్నుల గురించి సవాలుచేస్తూ కాకినాడలోని జిల్లా మునసబుకోర్టులో దావావేశారు.

ఈ సంఘాన్ని డాక్టర్. బి. వెంకటరాజు అధ్యక్షతన ఈ మధ్యనే నెలకొల్పి రిజిస్టరు చేశారు. దానికి శ్రీయుతులు సి. వీర్రాజు, ఎన్. విజయభాస్కర్, వై. బి. దాదరి, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు.

డా॥ వెంకట్రాజు ముఖ్యమంత్రికి నివేదిక సమర్పిస్తూ పట్టణంలో కొత్తగా చితిం పన్నుపెంచటం పెంచిన ఆస్తిపన్నుల విషయంలో కోర్కెం కలిగించుకోవాలని కోరారు. 8000 ఇండ్లకు పన్నుసవాలుసమంచి అయిదు లేట్లకు, కొన్ని సందర్భాలలో 15 నుంచి 20 కారణాలు చూపకుండా పెంచారని కూడా వివరించారు.

తోళ్ల పరిశోధన సంస్థలో రవీంద్ర జయంతి

మద్రాసు, మే 8: "రవీంద్రుడు భారతపుత్రరత్నమే గాక ప్రపంచమునకే పుత్రరత్నము. ప్రపంచము అంతా వారిని ఆరాధిస్తున్నది. జీవితమంతా ఆయన ప్రపంచ శాంతికోసము పాటుపడ్డారు." అని తోళ్ల పరిశోధనసంస్థలో రవీంద్ర జయంత్యుత్సవములకు అధ్యక్షతవహిస్తూ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. రాజమన్నారు చెప్పారు. శాంతి నికేతనంలోని విశ్వభారతి టాగూర్ కృషికి చిహ్నముగా నిలబడి విశ్వప్రేమ సందేశమును పదజాలంతోందని అన్నారు. ప్రారంభోపన్యాసంలో నిబ్బంది క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఆర్. సెల్వనాయగం స్వాగతము చెప్పారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad; Phone: Madras 2544 & 21747 Hyderabad: 5703.